జూలై 3 గురు పౌర్ణమి

సంచిక 11 | జూలై 2023

# గురువాణి

శ్రీవిద్యా జ్ఞాన పీఠం ఆధ్యాత్మిక మాస పత్రిక










## శుభవార్త
శ్రీ విద్యా జ్ఞాన పీఠం భూసేకరణ

## గురువాణి
గురుపౌర్ణమి విశిష్టత

## శ్రీవిద్యా మందిరాలు
శ్రీ దక్షిణామూర్తి ఆలయం

## శ్రీవిద్యా సాధన
శ్రీ దక్షిణామూర్తి ఉపాసన







# శ్రీ దక్షిణామూర్తి ధ్యానం

ఓం మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మతత్వం
యువానం
వర్శిష్ఠాంతే వసదృషిగణైరావృతం బ్రహ్మనిష్ఠైః ।
ఆచార్యేంద్రం కరకలిత చిన్ముద్రమానందమూర్తిం
స్వాత్మారామం ముదితవదనం
దక్షిణామూర్తిమీడే ॥

వటవిటపి సమీపే భూమి భాగే నిషణ్ణం
సకల ముని జనానాం జ్ఞానదాతారమారాత్ ।
త్రిభువన గురుమీశం దక్షిణామూర్తి దేవం
జనన మరణ దుఃఖచ్ఛేద దక్షం నమామి ॥
చిత్రం వటతరోర్మూలే వృద్ధాః శిష్యాః గురుర్యువా
।
గురోస్తు మౌనవ్యాఖ్యానం శిష్యాస్తు
చ్ఛిన్నసంశయాః ॥

ఓం నమః ప్రణవార్థాయ శుద్ధ జ్ఞానైకమూర్తయే ।
నిర్మలాయ ప్రశాంతాయ దక్షిణామూర్తయే నమః
॥
గురుర్బ్రహ్మ గురుర్విష్ణుః గురుర్దేవో మహేశ్వరః ।
గురుస్సాక్షాత్ పరం బ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః
॥
నిధయే సర్వవిద్యానాం భిషజే భవరోగిణాం ।
గురవే సర్వలోకానాం దక్షిణామూర్తయే నమః ॥
చిదోఘనాయ మహేశాయ వటమూల నివాసినే
।
సచ్చిదానంద రూపాయ దక్షిణామూర్తయే నమః
॥
ఈశ్వరో గురురాత్మేతి మూర్తిభేద విభాగినే ।
వ్యోమవద్-వ్యాప్త దేహాయ దక్షిణామూర్తయే
నమః ॥
అంగుష్ఠతర్జనీ యోగముద్రా వ్యాజేన యోగినాం
।
శృత్యర్థం బ్రహ్మజీవైక్యం దర్శయన్యోగతా శివః ॥

ఓం శాంతిః శాంతిః శాంతిః ॥

# గురువాణి

విషయ సూచిక

**గురువాణి ఆధ్యాత్మిక మాస పత్రిక**
సంపుటి -1 సంచిక - 11, జూలై 2023,
36 పేజీలు

**గురువాణి** డిజిటల్ తెలుగు మాస పత్రిక, శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్ వారిచే ముద్రించబడినది.

గురువాణి సమాచార పత్రిక ను అందరికీ షేర్ చేయడం, యూ ట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్ పేజి లలో చేరడం ద్వారా పీఠం యొక్క కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.

Subscribe Newsletter | Follow on Facebook | Subscribe YouTube

©Srividya Learning Centre

**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**
(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)

#69, 6th Cross Street, Girinagar Phase I,
Bengaluru, K A 560085, India.

srimeru999@gmail.com

+91 8088256632

www.srimeru.org

**ఈ సంచికలో** **పేజీ**

**కవర్ పేజీ చిత్రము**
శ్రీవిద్యా గురు పరంపర

**ధ్యానం**
శ్రీ దక్షిణామూర్తి ధ్యానం 02

**గురువాణి**
గురుపౌర్ణమి విశిష్టత 04

**శ్రీ విద్యా జ్ఞాన పీఠము సమాచారం** 07

**శ్రీవిద్యా సాధన**
శ్రీ దక్షిణామూర్తి ఉపాసన 10

**శ్రీవిద్యా మందిరాలు**
శ్రీ దక్షిణామూర్తి ఆలయం, అలంగుడి 14

**నివారణోపాయములు**
సంబంధ బాంధవ్యాలు (మూడవ భాగము) 19

**ప్రశ్నలు – సమాధానములు** 22

**సాధకుల అనుభవాలు** 24

**బాలల విభాగము** 26

**శ్రీవిద్య తరగతుల వివరాలు** 30

**రాబోయే కార్యక్రమాలు / జరిగిన కార్యక్రమలు** 31

**కాల నిర్ణయ పట్టిక** 34

**చివరి పేజీ చిత్రము**
దత్తాత్రేయ




# గురుపౌర్ణమి విశిష్టత

## శ్రీ గురు కరుణామయ

### శ్రీ మాత్రే నమః

గురు పౌర్ణమి, “ఆషాడ శుద్ధ పౌర్ణమి” నాడు ఒక ప్రత్యేకతని సంతరించుకుంది. అసలు పౌర్ణమి అనగానే, చంద్రుడిలో అన్ని కళలు ప్రవేశిస్తాయి. నిండు చంద్రుడు అంటారు. 'చంద్రమా మనసోజాతః.' అని చెప్పినట్లు, మనస్సుకు అధిపతి చంద్రుడు. అందువల్ల పరిపూర్ణమైన మనస్సుకి చిహ్నం కూడా పౌర్ణమే. పండు వెన్నెల, స్వచ్ఛమైనటువంటి కాంతి, పారదర్శకమైన స్వచ్ఛమైన మనస్సుకి చిహ్నము చంద్రుడే.

'శుక్లాంభరధరం విష్ణుం, శశి వర్ణం చతుర్భుజం...' శుక్లమ్..... ఇంకో రకంగా శుక్లమ్ అర్థం చేసుకుంటే, సృష్టి దాని నుండే వస్తుంది. అందుచేత, పారదర్శకమైన మనస్సు, పరిపూర్ణత్వంతో నిండియున్న మనస్సు, పౌర్ణమి నాడు ఉంటుంది. అసలు రాత్రిగల పౌర్ణమి నాడు ఏ పూజ చేసినా గొప్పగా ఫలిస్తుంది.

పౌర్ణమి అన్న పదమే చాలా శక్తివంతమైనది. దానిలో, ఇక్కడ “గురువు” కూడా వచ్చి కలుస్తున్నాడు. కనుక గురు పౌర్ణమి చాలా విశేషమైనది. గ కారం చీకటి, ర కారం వెలుగు లకు ప్రతిరూపాలు. చీకటి నుండి వెలుగునకి తెప్పించే వాడు గురువు. అజ్ఞానాన్ని పారద్రోలే సూర్యుడి లాంటి వాడు గురువు. గురు పౌర్ణమినే “వ్యాస పౌర్ణమి” అని కూడా అంటారు.

వేదములను స్వీకరించిన బ్రహ్మ, ఆ వేదములను వశిష్ఠుడికి ఇచ్చాడు. వసువులని స్థిరంగా ఉంచుకున్నవాడు వశిష్ఠుడు అంటారు. వసువులు అంటే ఐశ్వర్యాలు. ఆయువు, ఆరోగ్యం, అభివృద్ధి, సంతానం, సుఖం, శాంతి, విజయం, ధనం, ధాన్యం. ఈ విధంగా ఎనిమిది వసువులు ఉన్నారు. ఈ అష్ట వసువులను సంపాదించుకునేటటువంటి జ్ఞానాన్ని స్థిరంగా ఉంచుకున్నవాడే వశిష్ఠుడు అన్నారు.

తరువాత, వశిష్ఠుడు వేదములను పరాశరుడు కి అందజేశారు. పురాణాల్లో ప్రతి పేరు వెనకాతల ఒక తత్త్వం ఉంది. “శరము” అంటే బాణము. “పరము” అంటే కనబడనిది. ఆ కనబడనటువంటి దైవాన్ని లక్ష్యంగా చూపించేవాడు పరాశరుడు. పరాశరుడు ఆ వేదములను “శక్తి” కి ఇచ్చాడు. సర్వత్రా వ్యాపించి ఉన్నటువంటి ఇంకొక తత్త్వం శక్తి. అక్కడికి వచ్చింది ఈ జ్ఞానం. ఈ జ్ఞానం వ్యాసుడికి వచ్చింది.

ప్రతి ఒక్కళ్ళకి ఒక గురువు ఉంటాడు. గురువు లేని వాడు లేదు. మొదటి గురువు మాతృదేవత. తరవాత, నాకు మామూలు లౌకిక జ్ఞానము, విజ్ఞానము నేర్పినటువంటి గురువు నా తండ్రి.



వివాహం అయిన తరవాత, “భార్య” ఒక గురువు, “భర్త ” ఒక గురువు. అందుకే, పెళ్లిలో, ముహూర్త సమయంలో వధూవరులు ఒకళ్ళ శిరస్సు మీద ఒకళ్ళు చేతులు పెట్టుకుంటారు, ఆ రకంగా చూస్తే, దంపతులు ఇద్దరు గురుపూర్ణిమ నాడు ఒకరికి ఒకరు పూజ చేసుకోవాలి.

గురు పౌర్ణిమ అంటే ఏదో పాదాలు పెట్టుకుని పూజ చేస్తున్నాము అనుకోకూడదు. కోపంగా అరుస్తున్నప్పుడు, 'నాన్నగారూ, ఎందుకిలా అరుస్తారు, శాంతంగా ఉండమని మీరే చెప్పారు కదా!' అని చెప్పే “ కొడుకు” గురువు. మనం ఎలా ఉండాలో నేర్పించే గురువులు కొంతమంది, ఎలా ఉండకూడదో నేర్పించేవాళ్ళు కొంతమంది.

సమస్త ప్రాణికోటిలోను గురువులని చూడాలి. సాలెపురుగు “ఓపికకి, సహనాని”కి గురువు. ఏనుగు ‘గంభీరత్వాని”కి గురువు. చీమలని చూసి “discipline(క్రమశిక్షణ)”,ఆహారం విషయం లో అవి కమ్యూనికేట్ చేసుకొని, పంచుకుని తింటాయి,అంటే ఇంకొకరితో “పంచుకునే గుణం (షేరింగ్)” లో చీమ గురువు. గరుడుడు, పైకి ఎగురుతూ ఉంటె, “ఉన్నతమైనటువంటి దృష్టి”తో చూడాలి అని నేర్పించే గరుడుడు గురువు.

గురువుకి రూపం లేదు. “ రూపాతీత, గుణాతీత, తత్వాతీత, నామాతీత, భావాతీత, సర్వము అతీతమైనవాడే గురువు”. గురువుని చూసి తత్వం గ్రహించే వాడు శిష్యుడు. అందుచేత, మన శిరస్సు పైన (కుడి వైపు) విమర్శ, (ఎడమ వైపు) అనుగ్రహము. ఈ రెండు గురు పాదాలు ఊహించుకుని, ఆ గురువుని, అదృశ్యమైన ఆ గురువుని తలుచుకుని, నమస్కరించాలి. గురువుకు నమస్కారం మృగ ముద్రతో చేయాలి. అంటే బొటన వ్రేలు,మధ్య వ్రేలు ఉంగరం వ్రేలు తో మాత్రామే శబ్దానికి వశమైయ్యేది మృగము. అతి చిన్న శబ్దము వచ్చినా సరే, చెంగు చెంగున గెంతులు వేసేస్తుంది. అటువంటి అనాహత శబ్దాన్ని వినిపించేటటువంటి ఆ యొక్క శక్తిని ఇచ్చే గురువుని నేను తల్చుకుంటున్నాను. ఇలా మృగ ముద్ర తలపై పెట్టి, 'గురుబ్రహ్మ, గురువిష్ణు, గురుదేవో మహేశ్వరః, గురుసాక్షాత్ పరబ్రహ్మ, తస్మైత్ శ్రీ గురవే నమః' అని ధ్యానించాలి.

గురువును నువ్వు వెత్తుక్కోకపోయినా సరే, నీ సమయం వచ్చినప్పుడు, గురువు నీ ఇంటి తలుపు తడతాడట. మనం ఎలాగైతే గురువును వెతుకుంటున్నామో, గురువు కూడా తన విద్యని నిలుపుకోవడానికి ఒక మంచి శిష్యుడి కోసం వెతుక్కుంటూ ఉంటారట.




గురువుని వెతుక్కునే ముందు, గురువు అంటే ఎవరు? గురువు లక్షణాలు ఏమిటి? ఈ లక్షణాలన్నీ చూడండి. తప్పు ఏమి లేదు. పరిశోధించండి. ఇతను చెప్పినట్లు మాట నిలుపుతున్నాడా లేదా? ఆ పరిశోధించినప్పుడు, బుద్ధి ఖాళీగా ఉండాలి. ఆ గురువు కన్నా, ఈ గురువు powerful , ఆ గురువు కన్నా ఈ గురువు మంచివాడు- ఇలా ఉండకూడదు. నాకు కావాల్సిన విషయం అతని దగ్గర ఉందా? లేదా? గురువులో గొప్పదనం ఏమిటి అంటే, నీకు కావాల్సింది నీకు ఇస్తాడు, వాళ్లకి కావాల్సింది వాళ్లకి ఇస్తారు . అందుకే, శిష్యులు ఇద్దరు, compare చేసుకోకూడదు. ఎవరికీ కావాల్సింది వాళ్లకి చెప్పేవాడే గురువు.

ఒక గురువుని నిర్ణయించుకున్నాక, గురువు ఏమి చెప్తే అది గీత. గీత అంటే ఒక పరిధి, దాన్ని దాటకూడదు. ఆయన ఏమి చెప్తే అదే "వేదం". మహా శివరాత్రి నాడు ఉపవాసం ఉన్నప్పుడు గురువు పిలిచి, ఈ ఉల్లిపాయ పకోడీలు తిను అంటే మారుమాట చెప్పకుండా తినేయగలగాలి. 'a conditioned brain can never experience god' షరతులతో కూడిన ఆలోచనలు ఉన్నంత వరకూ భగవంతుని గురించి అనుభూతి చెందలేరు. అని నేర్పేవాడు గురువు. ఇలా ఉంటేనే నా భగవంతుడు నాకు ప్రత్యక్షం అవుతాడు. ఈ డ్రెస్ వేసుకుంటేనే నేను గురువుగా కనబడతాను. ఈ విభూతి పట్టలు పెట్టుకుంటేనే జనం ఆకర్షింపబడతారు . ఇవన్నీ నిబంధనలు.'విశృంఖల, వివిక్తస్థా' అనగా క్రమశిక్షణతో కూడిన స్వాతంత్ర్యం.ఇది అంతర్గతంగా జరగాలి.In Discipline, బయటికి indiscipline (క్రమశిక్షణ లేనివారు లా ), లోపల in-discipline(క్రమశిక్షణ ఉన్నవారు).

గురువు పాదరక్షలు కానీ, గురువు మంచం, శయ్య కానీ, ఆయన ముట్టుకునే వస్తువులు కానీ, ఏదీ పాదాలకు తగలకూడదు. గురువు ఏ దిశలో ఉంటారో, ఆ దిశకి తిరిగి పొద్దున్నే నమస్కారం పెట్టాలి. అది శిష్యుని లక్షణం. ఎక్కడ ఉన్నా సరే, నా గురువు ఈ longitude lattitude లో ఉన్నాడు అని ఊహించుకుంటూ, నమస్కారం పెట్టాలి. అది నిజమైనటువంటి గురు పూజ.


తరవాత, గురువు ఉచ్ఛిష్టం, ఆయన వదిలి వెళ్ళింది నేను స్వీకరించాలి. నా గురువు మనకు వదిలింది, "ధర్మం". ఆ ధర్మాన్ని మనం ఆచరించిన నాడు, ఆ గురువు యొక్క వ్యవస్థ ఏదైతే ఉందో , అది నిలపగలిగిననాడు, నిజమైన శిష్యుడు అని అనిపించుకుంటారు.

అందువల్ల, గురు పూర్ణిమ నాడు, గురు పాదుకలు పెట్టుకోండి, గురు మండల పూజ చెయ్యండి, కానీ, మీ గురువు ఒక నియమం (principle) తోటి ఉంటాడు. కొంతమంది మెడిటేషన్ చేయమంటారు. కొంతమంది శ్వాస మీద నియమంతో ప్రాణాయామం చెయ్యమంటారు. గురుపౌర్ణమి రోజు, మీ గురువు గురించి పది మందికీ విశిష్టంగా చెప్పండి. అదే, గురు పూర్ణిమ నాడు గురువుకి మనం చెయ్యగలిగినటువంటి విశిష్టమైనటువంటి పూజ అవుతుంది.





# కాంచీపురంలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం



భూమి రిజిస్ట్రేషన్ పత్రాలపై సంతకం చేస్తున్న గురూజీ



జూన్ 9న శ్రీవిద్యా జ్ఞాన పీఠం భూమిలో హోమం నిర్వహించాము.

**శ్రీ మాత్రే నమః**

**గురూజీ అమృతానంద నాథ సరస్వతి** మరియు **జగన్మాత శ్రీ లలితా త్రిపుర సుందరి** ఆశీర్వాదంతో జూన్ 8వ తేదీ ఉదయం 11:30 గంటలకు కాంచీపురంలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం భూమిని రిజిస్టర్ చేయడం జరిగింది.

ప్రస్తుతం భూ సర్వే మరియు మాస్టర్ ప్లాన్ రూపకల్పన జరుగుతుంది. SVLC త్వరలో పురోగతికి సంబంధించిన అప్‌డేట్‌లను షేర్ చేస్తుంది.

ఫేజ్ 1 (భూ సేకరణ)లో భాగమైనందుకు సాధకులందరికీ మేము హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మీ నిరంతర మద్దతు పీఠాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయడంలో మాకు సహాయపడుతుంది.

**శ్రీ మాత్రే నమః**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః**

అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది. ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి.

ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో ప్రసిద్ధ శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ గారిచే ఒక శ్రీ విద్యా జ్ఞాన పీఠము నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన రాజరాజేశ్వరి, సదాశివునిమీద ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో రాజశ్యామల, వారాహీ దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు.

అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి.

నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజూలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము.

వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.


కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.




దాతలు దిగువ ఇవ్వ బడిన QR code ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును. మరిన్ని వివరములకు 8088256632, 9951998444, 8861858899 లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు.

డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము





# శ్రీ దక్షిణామూర్తి ఉపాసన

# శ్రీ దక్షిణామూర్తి ఉపాసన

ఏ గుడిలోనైనా సరే, దక్షిణామూర్తి, దక్షిణం వైపు తిరిగి ఉంటాడు. దక్షిణం అంటే యమస్థానం. యముడు అంటే ప్రాణాలు తీసేవాడు అనే ఒక అభిప్రాయం ఎక్కువమందిలో ఉన్నది. ప్రాణం అంటే ఇక్కడ జ్ఞానంతో సమానం. జ్ఞానం నశించినవాడు శవంతో సమానం. జ్ఞానం ఉన్నవాడు శివుడితో సమానం. శివుడైతే, ఏమీ కలగజేసుకోకుండా, ద్రష్టగా మిగులుతాడు. శవంగా, ఇకారం లోపించినప్పుడు

శక్తి, జ్ఞానము రెండింటిలో ఇకారము తేడా. ఇవి రెండూ లోపించినవాడు శవంలా తూలుతూ ప్రతిదానిలో కలగజేసుకుంటూ, కర్మలు చేస్తున్న శవంలా ఉంటాడు.

దక్షిణామూర్తి దక్షిణం వైపు తిరుగుతూ, పైన చెప్పినటువంటి జ్ఞాన హీనత నుండి రక్షిస్తూ ఉంటాడు.

గురువులకే ఆది గురువు అయిన శ్రీ దక్షిణామూర్తి ఉపాసన ఇప్పుడు ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నామంటే, ప్రస్తుతం గురుచండాల యోగం నడుస్తూ ఉన్నది. దీని వలన కలిగే పరిణామాల ప్రభావం అక్టోబరు నెల దాకా ఉంటుంది. గురు చండాల యోగ సమయంలో గురువు, రాహువు ఒకే స్థానంలో ఉండటం వలన, గురువు చేసే మంచి మనకు అందకుండా రాహువు అడ్డుకుంటూ ఉంటాడు. ఈ దోషం నుండి మనలను రక్షించేవాడు పరమ గురువైన దక్షిణామూర్తి మాత్రమే. అందువలన, ఈ కాలంలో దక్షిణామూర్తి యొక్క ఉపాసన చేస్తే మంచిది.

దక్షిణా మూర్తి స్వరూపం, దక్షిణామూర్తి విగ్రహాన్ని పరిశీలిస్తే కుడిచెవికి మకరకుండలం ఎడమ చెవికి “తాటంకం' అలంకారాలుగా కనిపిస్తాయి. మకర కుండలం పురుషుల శ్రవణాలంకారం. తాటంకం స్త్రీల అలంకృతి, దక్షిణామూర్తిగా సాక్షాత్కరించినది శివశక్తుల సమైక్య రూపమేనని, ఈ రెండు అలంకారాలు తెలియజేస్తాయి. సనక సనందనాదులకు ముందు రెండుగా కనబడిన శివశక్తులే ఇప్పుడు ఏకాకృతిగా దర్శనమిచ్చాయి.

దక్షిణామూర్తి ఉత్తరాభిముఖులై ఉంటారు. ఉత్తరం జ్ఞానదిశ. ఆ దిశలో కూర్చున్న స్వామిని చూస్తూ ఉన్నవారికి వెనుక భాగాన ( పృష్ఠ భాగాన ) దక్షిణ దిశ. అంటే యమ (మృత్యు) దిశ. దీని భావం ఎవరు దేవుని వైపు చూస్తారో, వారు యముని ( మృత్యువుని ) చూడరు. యముని చూపు మనపై పడకుండా స్వామి చూపు 'నిఘా', వేస్తుంది. అజ్ఞానమే మృత్యువని ఉపనిషత్తులు చెబుతున్నాయి. ఆత్మ స్వరూపాన్ని ఎరుగకపోవడమే మృత్యువు – “ప్రమాదం వై మృత్యుమహం బ్రవీమి” యముని సైతం శాసించిన మృత్యుంజయుడే దక్షిణామూర్తి. 'దక్షిణ' అంటే 'దాక్షిణ్య భావం'. ఏ దయవలన దుఃఖం పూర్తిగా నిర్మూలనమవుతుందో ఆ 'దయ'ను 'దాక్షిణ్యం' అంటారు. ఈ లోకంలో శాశ్వతంగా దుఃఖాన్ని నిర్మూలించగలిగే శక్తి (దాక్షిణ్యం) భగవంతునికి మాత్రమే ఉంది. ఆ దాక్షిణ్య భావం ప్రకటించిన రూపమే దక్షిణామూర్తి. అన్ని దుఃఖాలకీ కారణం అజ్ఞానం. అజ్ఞానం పూర్తిగా తొలగితేనే శాశ్వత దుఃఖవిమోచనం. ఆ అజ్ఞానాన్ని (అవిద్యను) తొలగించే జ్ఞాన స్వరూపుని దాక్షిణ్య విగ్రహమే దక్షిణామూర్తి.

వసిష్ఠుడు కూడా తపస్సుతో దక్షిణామూర్తిని ప్రత్యక్షం చేసుకొని బ్రహ్మవిద్యను సంపాదించాడు. వసిష్ఠునకు దక్షిణామూర్తి సాక్షాత్కరించిన క్షేత్రమే 'శ్రీకాళహస్తి'. అందుకే ఇప్పటికీ ఆలయంలో ప్రవేశించగానే దక్షిణామూర్తి విగ్రహం కనబడుతుంది. ఇది జ్ఞానప్రధాన క్షేత్రం, ఇక్కడి శక్తి పేరు కూడా జ్ఞాన ప్రసూనాంబ కావడం గమనార్హం.

**'రుద్ర యతే దక్షిణం ముఖం తేన మాం పాహి నిత్యమ్'**
**'ఓ రుద్రా! నీ దక్షిణ ముఖంతో నిత్యం మమ్ము రక్షించు'**

అని శ్వేతాశ్వతరోపనిషత్తులో దక్షిణామూర్తిని ప్రార్థించడం జరిగింది.

## దక్షిణామూర్తి ఉపాసన వల్ల మనలో వచ్చే మార్పులు, కలిగే లాభాలు

- Non reactive nature ( both external and internal ) సాధారణంగా మనకు ఏదైనా మంచి జరిగినా, చెడు జరిగినా, దాన్ని అనుసరించి ఎక్కువగా రియాక్ట్ అయిపోతూ ఉంటాము. ఎవరన్నా కోపగించుకుంటే, దానికి ప్రతిగా మనం కూడా అంతే స్థాయిలో కోపగించుకుంటూ ఉంటాము. దక్షిణామూర్తి ఉపాసన వలన, పై విధంగా తరచుగా వచ్చే ప్రతిక్రియలు అరుదుగా రావడం ప్రారంభం అవుతాయి. అనగా అలా ప్రతిక్రియలు రావడం తగ్గుతుంది. ఇంకా ఉపాసన చేస్తే, పై విధమైన భావనలు వచ్చినప్పుడు ఎక్కువ రోజులు ఉండకుండా, తక్కువ సమయం మాత్రమే ఉంటాయి. క్షణికమైన ప్రతిక్రియలు మాత్రమే వస్తూ ఉంటాయి. ఎక్కువ కాలం మనసులో ఉండవు. బాహ్యంగా ఉండే ప్రతిక్రియలు తగ్గుతూ, అంతర్గతంగా ఉండిపోయే ప్రతిక్రియా భావనలు కూడా తగ్గడం ప్రారంభం అవుతాయి.

- మాట్లాడే మాటలో సరళత్వం పెరుగుతుంది. మృదు, మధుర, గంభీర, సరళ, సహజ భాషణం అలవాటు అవుతుంది. మనం మాట్లాడే మాట మన వ్యక్తిత్వానికి అద్దం పడుతుంది కనుక, ఎప్పుడైతే భాష సరళంగా మారిపోతుందో, అప్పుడు వ్యక్తిత్వం కూడా సరళంగా సహజంగా మారిపోతున్నట్లు మనం అర్థం చేసుకోవచ్చును. దానివల్ల ప్రపంచంలో మంచి పేరు సంపాదించుకోవచ్చును.

- స్వాధిష్ఠానంలో శక్తి పెరుగుతుంది. తద్వారా మన మీద మనకు స్వయం నియంత్రణా స్వభావం పెరుగుతుంది. ఉదాహరణకు, ఏకాదశినాడు ఉపవాసం ఉండాలని, ఏదో ఒక ఒక్కొక్క వారం ఒక్కొక్క దేవతను ఉపాసన చేయాలని, కొన్ని నియమాలు పెట్టుకుని ఉపాసన చేసే వారు, ఈ నియమాలు లేకుండా, ఈ రోజు ఉపవాసం ఉండాలి అనిపించినప్పుడు అది ఏరోజైనా ఉపవాసం ఉండగలగాలి. ఏ దేవతనైనా ఏ రోజైనా ఉపాసించగలగాలి. ఇటువంటి అలవాట్లు కావడం కోసం కావలసన శక్తి స్వాధిష్ఠానంలో ఏర్పడుతుంది. ఒక వారం ఒకే దేవుడు అని ఆలోచించకుండా, ఒక దేవతతో సంబంధం లేకుండా స్వయం నియంత్రణ పెరగటానికి ఈ దక్షిణామూర్తి ఉపాసన ఉపయోగపడుతుంది.

పైన చెప్పిన మూడు లక్షణాలు ఏర్పరచుకుని, సాధారణ మానవుడు ఒక బ్రహ్మర్షి లాగా మారటానికి అవకాశం ఉన్నది.

## దక్షిణామూర్తిని ఉపాసనా విధానము

### 1. జపము

మేధో దక్షిణా మూర్తి మంత్రం

**"ఓం నమో భగవతే దక్షిణామూర్తయే మహ్యం మేధాం ప్రజ్ఞాం ప్రయచ్ఛ స్వాహా"**

ఈ మంత్రంలో రెండు విషయాలు ఉన్నాయి. మేథస్సు మరియు ప్రజ్ఞ. మేథస్సు అంటే లౌకిక వ్యవహారాలలో ఉపయోగించే అత్యుత్తమమైనతెలివితేటలు. ఆధ్యాత్మికమైన అత్యుత్తమమైన జ్ఞానమును ప్రజ్ఞ అంటారు. ప్రజ్ఞానం బ్రహ్మ అని చెబుతారు కదా. ఆ విధంగా, మేథస్సు మరియు ప్రజ్ఞ రెండింటినీ అనుగ్రహించే దేవత ఈ దక్షిణామూర్తి. ఈ మేధో దక్షిణామూర్తి మంత్రమును జపిస్తూ ఈ గురుచండాల యోగంలో వచ్చే ఇబ్బందులనుండి తప్పించుకునే అవకాశం ఉన్నది

**2. తర్పణములు**


పసుపుతో గణపతి/గౌరి ని తయారు చేసుకుని, రాగి పళ్లెములో ఉంచాలి. మరొక రాగి పాత్రలో, పంచామృతములు కలిపిన జలమును సిద్ధముగా ఉంచుకోవాలి. యధావిధిగా ఆచమన, ప్రాణాయామములు పూర్తి అయిన తరువాత, శ్రీ మేథో దక్షిణామూర్తి సంపూర్ణ అనుగ్రహ సిద్ధ్యర్థం, శ్రీ మేథో దక్షిణామూర్తి తర్పణం కరిష్యే. అని సంకల్పము చెప్పి, యథావిధిగా తర్పణములు చేయవలెను (తర్పణముల వివరణ కొరకు వెబ్ సైట్ సందర్శించగలరు).

శ్రీ దక్షిణామూర్తి యంత్రము ఎనిమిది రేకుల సమీకరణ. వీటిపై బ్రహ్మ, సరస్వతి, సనక, సనందన, సనత్కుమార, శుక, వ్యాస మరియు గణపతి దేవతలు దర్శనమిస్తారు.

**3. హోమము**

గతంలో వివరించబడిన లఘు హోమ విధిలో హోమ దేవత పేరు మార్చి శ్రీ మేథో దక్షిణామూర్తి పేరు ఉంచి, శ్రీ మేథో దక్షిణామూర్తి మంత్రముతో యథావిధిగా శ్రీ మేథో దక్షిణామూర్తి హోమము ఆచరించవలెను.

## శ్రీ మేథో దక్షిణామూర్తి యంత్రము



శ్రీ దక్షిణామూర్తి యంత్రము ఎనిమిది రేకుల సమీకరణ. వీటి పై బ్రహ్మ, సరస్వతి, సనక, సనందన, సనత్కుమార, శుక, వ్యాస మరియు గణపతిని దర్శనమిస్తారు. శ్రీ దక్షిణామూర్తి, ఈ రూపంలో, ప్రపంచానికి మూలకర్త (జగతమ్ అద్య) మరియు సంపూర్ణ సూత్రాన్ని (అవ్యయ) సూచిస్తుంది. శ్రీవిద్యా సంప్రదాయంలో దక్షిణామూర్తి ఉపాసన ఒక ముఖ్యమైన అంశం. ఆయనే సమయ పాఠశాలకు ఆది గురువు.

**శ్రీ దక్షిణామూర్తి ఉపాసన సంపూర్ణ విధి విధానము Srimeru.org వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.**

**శ్రీ దక్షిణామూర్తి అష్టోత్తర నామావళి డౌన్‌లోడ్ లింక్.**

సంపుటి -1 సంచిక 11



# అలంగుడి శ్రీ దక్షిణామూర్తి ఆలయం



# శ్రీ దక్షిణామూర్తి దేవాలయము

## అలంగుడి, తమిళనాడు

**అలంగుడి - దేవ గురువు బ్రహస్పతి యొక్క పవిత్ర నివాసం, ఇక్కడ భగవంతుడు దక్షిణా మూర్తిగా పూజింపబడుతున్నాడు. అలంగుడి అనేది దివ్య ప్రదేశం, దేవ గురువు బృహస్పతియే సాక్షాత్తు శ్రీ దక్షిణామూర్తి రూపంలో అర్చనలు అందుకుంటున్న ఈ ఆలయాన్ని (ఆలంగుడి వద్ద) ఆపత్సహాయేశ్వర ఆలయం అంటారు. ఈ రూపము ఒక చేతిలో దండము, మరియొక చేతిలో కమలం, మూడవ చేతిలో జపమాల ధరించిన స్వామి వారి నాల్గవ చేయి అభయ ముద్రలో ఉంటుంది. ఈ పవిత్ర దేవాలయం గురువు (బృహస్పతి)కి అంకితం చేయబడింది కాబట్టి దీనిని గురు స్థలం అని కూడా పిలుస్తారు. ఇక్కడ ఉన్న శ్రీ దక్షిణామూర్తి, అన్ని విద్యలకు గురువుగా ఉంటూ జ్ఞానాన్ని ప్రసాదించే శివుని అవతారం.**

బృహస్పతి యొక్క ఈ పవిత్ర పుణ్యక్షేత్రం దాని మూడు రకాల వైభవాలకు ప్రసిద్ధి చెందింది

1. మూర్తి (పీఠాధిపతి దేవత)
2. స్థలం (దైవత్వం యొక్క ప్రదేశం)
3. మరియు తీర్థం (పవిత్ర జలం)

బృహస్పతి ఒక రాశి నుండి తదుపరి రాశికి వెళ్లే రోజున, బాధల నుండి బృహస్పతిని రక్షించమని కోరడానికి లక్షలాది మంది ప్రజలు ఈ దేవాలయానికి తరలివస్తారు. ఈయన, విద్య మరియు లలిత కళలలో నిష్ణాతుడు.

## అలంగుడి ఆలయ చరిత్ర



సముద్ర మథనం చేసినప్పుడు వాసుకి సర్పము యొక్క కోరలలోనుండి పుట్టిన కాలకూట విషము కారణంగా జనావళికి నష్టం ఏర్పడకుండా ఉండటం కోసం, ఆ కాలకూట విషమును మ్రింగి, తన కంఠములో దాచుకుని గరళకంఠుడైన శివుడే ఈ శ్రీ దక్షిణామూర్తి స్వరూపము.

"ఆపత్సహాయేశ్వర్" అంటే విషాన్ని మ్రింగివేసి భూమిని రక్షించిన "రక్షకుడు" అని అర్థం.

ఈ ఆలయం పూర్వం తేవారం శ్లోకాలలో నాయనార్లు (తిరుజ్ఞాన సంబంటార్ మరియు అప్పర్)చే ప్రశంసించబడింది. మసుకుంత చక్రవర్తి అనే రాజు వద్ద మంత్రిగా ఉన్న అముతోకర్ అనే పరమ శివ భక్తుడు దీనిని నిర్మించాడని నమ్ముతారు. అలంగుడి ఆపత్సహాయేశ్వర ఆలయం యొక్క ప్రధాన ప్రత్యేకతలలో ఒకటి దాని నిర్మాణం ప్రసిద్ధ తత్వశాస్త్రం 'మాతా పిత గురు'ని గుర్తు చేస్తుంది.

ఈ దివ్య ఆలయంలోకి ప్రవేశించిన తర్వాత, మొదట పార్వతి దేవి, తరువాత శివుడు మరియు దక్షిణామూర్తి అనే మూర్తి త్రయం దర్శనమిస్తాయి. పార్వతి తల్లిగా, శివుడు తండ్రిగా, దక్షిణామూర్తి గురువుగా ఇక్కడ పూజింపబడుతున్నారు. ఈ ఆలయ ప్రధాన దైవం అయిన అపత్సహాయేశ్వరుడు, స్వయంభూలింగ మూర్తి. అందువల్ల, ఈ ఆలయ కాలాన్ని ఖచ్చితంగా నిర్ణయించడం కష్టం.

ఇక్కడ బృహస్పతి గ్రహానికి ప్రత్యక్ష మందిరం లేదు. బృహస్పతి గ్రహానికి అధిపతిగా పరిగణించబడే దక్షిణామూర్తిని ఇక్కడ అలంగుడి అపత్సహాయేశ్వరుడు ఆలయంలో చాలా భక్తిపూర్వకంగా పూజిస్తారు. శుక మహర్షి, ఋషి విశ్వామిత్రుడు, అగస్త్య మహర్షి, ఆదిశంకరుడు మరియు అనేక ఇతర పవిత్ర పురుషులు ఈ క్షేత్రంలో పూజలు చేశారు.

అలంగుడి ఆపత్సహాయేశ్వర దేవాలయం లోని దక్షిణామూర్తికి జరిపే రథోత్సవం ఎంతో వైభవంగా ఉంటుంది.

ఈ ఆలయాన్ని "పంచ అరణ్య స్థలం"గా పరిగణిస్తారు, అంటే 5 అడవులతో ఆవరించి ఉన్న ప్రదేశం. కావేరి, కోలిడం మరియు వెన్నారు అనే మూడు పవిత్ర నదులు అలంగుడి ఆపత్సహాయేశ్వర దేవాలయం చుట్టూ ప్రవహిస్తూ ఉన్నాయి. ఈ ఆలయంలో 15 తీర్థాలు (పవిత్ర జలం) ఉన్నాయి, వీటిలో మహా విష్ణువు యొక్క చక్రము మరియు అమృత పుష్కరిణి ద్వారా సృష్టించబడిన చక్ర తీర్థం ప్రసిద్ధి చెందినది. అలంగుడి ఆపత్సహాయేశ్వర ఆలయంలో 5-అంచెల రాజగోపురం ఉంది. , దాని చుట్టూ రెండు ప్రాకారాలు ఉన్నాయి. పూలై పొద అలంగుడి ఆపత్సహాయేశ్వర ఆలయం యొక్క పవిత్ర వృక్షంగా పరిగణించబడుతుంది మరియు ఇది ఇక్కడ పూజా వస్తువు. అలంగుడి ఆపత్సహాయేశ్వర ఆలయంలోని మరో ప్రత్యేకత ఏమిటంటే, సుందరార్ విగ్రహం మీద తట్టు మచ్చలు కనిపిస్తాయి.





## ఈ తట్టు మచ్చలు ఎందుకు వచ్చాయి?

అలంగుడి ఆపత్సహాయేశ్వర దేవాలయం మసుకుంత చక్రవర్తి అనే రాజు మంత్రిగా ఉన్న అముతోకర్ అనే పరమ శివ భక్తుడిచే నిర్మించబడిందని నమ్ముతారు. రాజు పేరు మీద తన ధర్మాన్ని వదులుకోవడానికి నిరాకరించినందుకు రాజు అతని తల నరికి చంపాడు. అయితే, మంత్రి మరణించినప్పుడు ఆలయం "అముతోకర్" అనే పేరుతో ప్రతిధ్వనించింది. ఇది రాజును భయపెట్టింది మరియు అతను తన తప్పును గ్రహించాడు. కాబట్టి, అతను ఒక శివ భక్తుడిని చంపడం వల్ల కలిగే అన్ని దోషాల నుండి ఉపశమనం పొందడం కోసం శివుడిని తీవ్రమైన భక్తితో పూజించి ఉపశమనం పొందాడు.

## అలంగుడిలోని ఆపత్సహాయేశ్వర దేవాలయం గొప్పతనం:

అలంగుడి ఆపత్సహాయేశ్వర దేవాలయంలో దీర్ఘాయువు, మంచి విద్య, శ్రేయస్సు మరియు జీవితంలో పరాక్రమం కోసం సర్వజ్ఞుడైన శ్రీ దక్షిణామూర్తిని ఇక్కడ భక్తితో ఆరాధిస్తారు. గురువారం నాడు ఇక్కడ గురుభగవానుని పూజించిన వారికి జీవితంలో సకల శుభాలు కలుగుతాయని నమ్ముతారు. అలాగే, సర్ప దోషాల వల్ల బాధపడేవారు ఇక్కడ ఉపశమనం పొందుతారని చెబుతారు.

శివాలయం చుట్టూ 24 నెయ్యి దీపాలు వెలిగించి, 24 ప్రదక్షిణలు చేస్తే గురుభగవానుడు భక్తులను అనుగ్రహిస్తాడని బలంగా నమ్ముతారు. గురువారం నాడు గురు భగవాన్‌కు శనగలు, పసుపు వస్త్రం, పసుపు పప్పు, తెల్ల బెల్లం సమర్పించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది. గురు పెయార్చి ఉత్సవం అలంగుడి ఆపత్సహాయేశ్వర దేవాలయం యొక్క ప్రధాన వేడుక. ఇది బృహస్పతి గ్రహం ఒక రాశి నుండి మరొక రాశికి మారిన రోజును సూచిస్తుంది. మాసి మాసం, దక్షిణామూర్తి భగవంతుని రథోత్సవం, పది రోజుల పాటు జరిగే చైత్ర పౌర్ణమి పండుగ, తై పూసం(జనవరి మరియు ఫిబ్రవరి నెలలలో వచ్చే తమిళ మాసం) మరియు పంగుని ఉత్తిరం(తమిళ ఫాల్గుణ మాసంలో వచ్చే పౌర్ణమి రోజు) ఇక్కడ చాలా వైభవంగా మరియు భక్తితో జరుపుకునే ఇతర పండుగలు. అలంగుడి ఆపత్సహాయేశ్వర ఆలయం యొక్క ఆచారాలు నాలుగు దశలను కలిగి ఉంటాయి:



ఇక్కడ పార్వతీ దేవిని ఎలవర్కుజాలి అమ్మాయ్ గా పూజిస్తారు



ఇక్కడ శివుడు అభత్సహాయేశ్వరుడిగా పూజలందుకుంటున్నాడు

పవిత్ర స్నానం
అలంకారం
ప్రసాదం సమర్పణ
దీపాలతో పూజ

గురువులకే ఆది గురువు అయిన శ్రీ దక్షిణామూర్తి ఉపాసన ఇప్పుడు ప్రత్యేకంగా ఎందుకు చెబుతున్నామంటే, ప్రస్తుతం గురుచండాల యోగం నడుస్తూ ఉంది. దీని వలన కలిగే పరిణామాల ప్రభావం అక్టోబరు నెల దాకా ఉంటుంది అని చెబుతారు. గురు చండాల యోగ సమయంలో గురువు, రాహువు ఒకే స్థానంలో ఉండటం వలన, గురువు చేసే మంచి మనకు అందకుండా రాహువు అడ్డుకుంటూ ఉంటాడు. ఈ దోషం నుండి మనలను రక్షించేవాడు పరమ గురువైన దక్షిణామూర్తి మాత్రమే. అందువలన, ఈ కాలంలో దక్షిణామూర్తి యొక్క ఉపాసన చేస్తే మంచిది.

## ఆలయానికి చేరు మార్గములు

విమాన మార్గం:
దగ్గరలోని విమానాశ్రయం తిరుచ్చిలో ఉన్నది.

రైలు మార్గం:
నీడ మంగళం రైల్వే స్టేషన్ నుండి 7 కిలోమీటర్లు దూరంలో, కుంభకోణం రైల్వేస్టేషన్ నుండి 14 కిలోమీటర్లు దూరంలో అలంగుడి ఆలయం
ఉన్నది.

బస్సు మార్గం
మన్నార్గుడి మార్గంలో తిరువారూర్ నుండి 40 కి.మీ. దూరంలో అలంగుడి గ్రామం ఉన్నది. ఈ దారి నుండి లేదా కుంభకోణం నుండి బస్సులో ప్రయాణించి చేరుకోవచ్చును.

## చిరునామా:

అరుల్మిగు అభత్సగయేశ్వర ఆలయం,
వలంగైమాన్ తాలూక్,
అలంగుడి- 612 801, తిరువారూర్ Dt, తమిళనాడు.






సంపుటి -1 సంచిక 11
సంబంధ బాంధవ్యాలు (మూడవ భాగము)


# మనకు మన చుట్టూ ఉన్న ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలు సరిగా ఉండటానికి పంచ సూత్రాలు.

మనకు మన చుట్టూ ఉన్న ప్రపంచంతో సంబంధ బాంధవ్యాలు ఎలా ఉండాలి? మనమందరం కూడా గృహస్థులమే కానీ, సన్యాసులం కాము. సన్యాసులైతే గుహల్లో ఉంటారు. ప్రపంచంతో వారి సంబంధం వేరే పద్ధతిలో ఉంటుంది. వారి ప్రపంచమే వేరు. సాధారణ మానవులమైన మనం, మన కళ్ల ముందు కనబడే ప్రపంచంతో మనం సాహచర్యం చేయాలి. ఈ సాహచర్యం కోసం బాధ్యత అనే హద్దు ఒకదానిని మనకము మనమే ఏర్పరచుకోవలసి వస్తుంది. రకరకాల వ్యక్తులు మనకు తారసిల్లుతూ ఉంటారు. అనేక రకాల వ్యక్తులతో మనకు అవసరం వస్తూ ఉంటుంది. అంటే సమైక్య జీవనం సాగించవలసి ఉంటుంది. స్నేహితులు, ఉద్యోగంలో సహాధ్యాయులు, యజమాని, చుట్టుపక్కల ఇళ్లలోని వారు, వీరందరితో నేను సహజీవనం సాగించవలసి ఉంటుంది.

### ఆయా సందర్భాలలో మంచి సంబంధ బాంధవ్యాలు ఎలా ఏర్పరచుకోవచ్చును?

1. సర్వం ఖల్విదం బ్రహ్మ అన్న ఆర్యోక్తిని మనం సదా మననం చేసుకుంటూ ఉండాలి. అంతటా వ్యాపించి ఉన్న బ్రహ్మను నేను చూడలేకపోయినప్పటికీ, నా చుట్టూ ఉన్న ప్రపంచంలో ఉన్న వ్యక్తియే ఆ బ్రహ్మ యని నేను గుర్తించే ప్రయత్నం చేయాలి. ఇలా చేయడం ద్వారా సమాజంలోని వ్యక్తుల మీద గౌరవ భావం కలిగి ఉండడం అలవడుతుంది. ఇలా ఏర్పడిన గౌరవ భావం, మన ప్రవర్తనను అదుపులో ఉంచుతుంది. దేవుడి దగ్గర కేకలు పెట్టటం, తిట్టటం, కోపంతో అరవడం వంటి పనులు చేయం కదా! ఎందుకంటే ఆయన మీద ఉన్న గౌరవం కారణంగా అలా ప్రవర్తించము. ఆ విధంగా ఈ చరాచర ప్రపంచంలోని అన్ని భాగములలోనూ భగవంతుని చూడగలిగే ప్రయత్నం చేయడం ద్వారా, మనయొక్క ప్రవర్తన నియంత్రణలో ఉంటుంది.

2. Expectations ఆశ పెట్టుకోకూడదు. ఇదే విషయం భార్యా భర్తల మధ్య, తలిదండ్రులు మరియు పిల్లల మధ్య కూడా పాటించాలి. అదే విధంగా ప్రపంచంలో మన చుట్టూ ఉన్న వారి మీద మనం ఆశ పెట్టుకోకూడదు. నేను వాడికి

సాయం చేశాను కాబట్టి, వాడు నాకు సాయం చేయాలి అని ఆశిస్తాము. కనీసం ధన్యవాదాలైనా చెబుతాడేమో అని ఆశ పెట్టుకుంటాము. అవతలి వ్యక్తి ధన్యవాదాలు చెప్పవచ్చు, చెప్పక పోవచ్చు. కానీ నీవు చేసినది ధన్యవాదాలు ఆశించి ఉండకూడదు. నీకు నచ్చి, నువ్వు చేయాలనుకుని చేస్తున్నావు. ప్రతిఫలం ఆశించకుండా చేయాలి. ఇలా ఆశించడం వలన నీవు చేసిన సేవ కలుషితం అయిపోతున్నది.

ప్రతిఫలాపేక్ష లేనటువంటి కర్మను చేయాలని కృష్ణుడు చెప్పాడు. ప్రతిఫలాపేక్షతో కూడిన కర్మ మనలను క్రిందకు లాగేస్తుంది. ప్రపంచంలో ఉండే వ్యక్తులతో నీవు చేసే మనో వ్యాపారాలలో ప్రతిఫలాపేక్ష ఉండకూడదు. నేనొక గొప్ప వ్యక్తిగా, ఉత్తమ వ్యక్తిగా జీవించాలని అనుకున్నాను కాబట్టి, నేను కొన్ని ఉత్తమ లక్షణాలు ఏర్పరచుకున్నాను. అవే లక్షణాలు ఇంకొకరిలో ఉండవలసిన అవసరం లేదు కదా!

3. ఎవరితో ఎంతవరకు ఉండాలో అంతవరకూ మాత్రమే ఉండే విధంగా ఒక పరిధి మనం ఏర్పరచుకోవాలి. మనం ఆ పరిధిని దాటి మోహంలో పడకుండా ఉండటానికి ప్రయత్నించాలి. వేరేవాళ్లు ఈ పరిధిని దాటి మనలను హిసించడం కానీ, బాధ పెట్టడం కానీ చేయడానికి ఆస్కారం లేకుండా ఈ పరిధి నన్ను కాపాడుతూ ఉంటుంది.

ఎవరైనా కొంచెం ఆత్మీయంగా, మంచిగా మాట్లాడితే, వారు చాలా మంచివారు అని భ్రమలో పడిపోతాము. వారి గురించి చాలా గొప్పగా ఊహించుకుంటూ, ఎక్కడైనా కొంచెం తేడా వస్తే, వారి మీద కోపం తెచ్చుకుని, బాధ పడి, వారిని బాధ పెట్టి... ఎవరినీ నమ్మకూడదని చెప్పడం ప్రారంభిస్తాము. ఒకరి వలన మొత్తం మనుష్య జాతినే తిట్టటం ప్రారంభిస్తాము. దీనిలో తప్పెవరిది . నాదే తప్పు. అవతలి వారి గురించి పరిమితి లేకుండా ఊహించుకోవడం నాదే తప్పు.

నేను వచ్చినప్పుడు ఒక్కడినే వచ్చాను.మిగిలిన వారందరూ తరువాత వచ్చిన వారు. వీరందరితో నా సంబంధ బాంధవ్యాలు అంతంత మాత్రంగానే ఉండాలి. ఎంతవరకు అవసరమో అంతవరకు మాత్రమే ఉండాలి. నేను ఈ పరిధి దాటి బయటకు వెళ్లానంటే మోహంలో పడిపోతాను. అలా కాకుండా నాకు ఒక పరిధి ఏర్పాటు చేసుకుని, నా పరిధిలోనే నేను వ్యవహరిస్తున్నప్పుడు, నాకు ఎక్కువగా బాధ కలగదు.

4. ప్రపంచంలో మంచి, చెడు రెండూ ఉంటాయి అని అమ్మయే చెప్పింది. అయితే, ఆవిడ యొక్క లక్షణం – ధర్మాధర్మ వివర్జితా అని లలితా సహస్రనామంలో చెప్పుకున్నాము. నేను భగవత్ స్వరూపంగా ఆరాధిస్తూ, భగవంతునిలో ఐక్యం అయిపోవాలి – అని అనుకునేవారందరికీ చెప్పేది ఏమిటంటే, ప్రపంచంలో మంచి, చెడు రెండూ ఉన్నాయి. పుణ్య, అపుణ్య ఫలప్రదా అపుణ్యం ఉన్నది పాపం అంటూ ఏమీ లేదు. అలాగే మంచి ఉంటుంది. మంచిది కానిది ఉంటుంది. చెడు ఉండదు. మంచిది కానిది ఉండడం కూడా ఒక రకమైన అమ్మవారి లీలయే. ఈ రెండూ ఉన్నప్పుడే మనకు ఆ వ్యత్యాసం కనబడుతుంది. ఇది అర్థం చేసుకుంటూ, నా వ్యక్తిత్వమే మంచిది, ఇలా లేని వాడి వ్యక్తిత్వం మంచిది కాదు, నేను అతనిని దూరంగా ఉంచుతాను – అని అనుకోకూడదు.

ఈ విధంగా మంచిది, మంచిది కానిది రెండూ ఉండే ఈ ప్రపంచంలో, మంచిది మాత్రమే నేను స్వీకరించాలి. అలా ఉన్నప్పుడు నేను పూర్ణ పురుషుడు అయినట్లుగా భావించవచ్చును. మంచిది కానిది అక్కడ ఉండకూడదు అని చెప్పటానికి నాకు అధికారం లేదు. క్షీర, నీరాలను వేరు చేసే రాజహంసలాగా ఉంటూ, కేవలం మంచినే గ్రహిస్తూ వ్యవహరిస్తే, నాకు శాంతి లభిస్తుంది.

5. ప్రపంచంలో అందరూ పుడుతున్నారు. అందరూ తింటున్నారు. అందరూ బ్రతుకుతున్నారు. నేను ఈ ప్రపంచంలో ఒక అవధూతలాగా బ్రతకడం అలవాటు చేసుకోవడానికి ప్రయత్నించాలి. అవధూత అంటే, అమ్మవారి దూత లాగా వ్యవహరించాలి.

అలా ఉండాలంటే, ప్రపంచానికి ఉపయోగపడే విధంగా నేను ఏదో ఒక పని చేయాలి. ఆ పని వలన ప్రపంచానికి ఉపయోగం జరగాలి. గాంధీ గారు, అబ్దుల్ కలామ్ గారు వంటి పేర్లు ఇప్పుడు కూడా మనం తలచుకుంటున్నామంటే, వారి చుట్టూ ఉన్న ప్రపంచం కోసం వారు చేసిన పనులు ఉపయోగపడుతున్నాయి. వాళ్లెవరూ శ్రీవిద్యలో లేరు. ఏ ఉపాసనా చేయలేదు. శంకరాచార్యుల వారిని కూడా తలచుకుంటూ ఉంటాము. ఎందుకంటే, వీరందరూ సమాజానికి ఉపయోగపడే పనులు చేశారు.

కనుక అమ్మ నన్ను ఈ ప్రపంచంలోకి పంపినప్పుడు, ఈ ప్రపంచానికి ఉపయోగపడే పని నేను చేయాలి. నా వంతుగా నేను ఈ ప్రపంచానికి సేవ చేయాలి. అందుకోసం నా ఆదాయంలో దశాంశము సమాజ సేవ కోసమే వినియోగించాలి. ప్రపంచంలో మనుషులూ పుడుతున్నారు. జంతువులూ పుడుతున్నాయి. పుట్టిన ప్రతివారూ కొంతకాలం తరువాత ఈ జీవరాశులు ప్రకృతిలో కలిసిపోతున్నాయి. అలా, ఒక లక్ష్యం లేకుండా పని చేసే జీవనం మనకు వద్దు. నేను ఈ భూమి మీదకు వచ్చాను కనుక, పదిమంది గుర్తుంచుకొనే సేవ ఒకటి చేయాలి. సేవ చేసేటప్పుడు, ప్రతిఫలాపేక్ష లేకుండా, ఎవరి పొగడ్తల కోసమూ కాకుండా చేయాలి.

ఇక్కడ వివరించబడిన పంచ సూత్రాలు (టూకీగా)

1. అంతటా వ్యాపించి ఉన్న బ్రహ్మను నేను చూడలేకపోయినప్పటికీ, నా చుట్టూ ఉన్న ప్రపంచంలో ఉన్న వ్యక్తియే ఆ బ్రహ్మ యని నేను గుర్తించే ప్రయత్నం చేయాలి.

2. Expectations ఆశ పెట్టుకోకూడదు.

3. ఎవరితో ఎంతవరకు ఉండాలో అంతవరకూ మాత్రమే ఉండే విధంగా ఒక పరిధి మనం ఏర్పరచుకోవాలి.

4. మంచిది, మంచిది కానిది రెండూ ఉండే ఈ ప్రపంచంలో, మంచిది మాత్రమే నేను స్వీకరించాలి.

5. సేవ చేసేటప్పుడు, ప్రతిఫలాపేక్ష లేకుండా, ఎవరి పొగడ్తల కోసమూ కాకుండా, పదిమంది గుర్తుంచుకొనే సేవ ఒకటి చేయాలి.

పైన వివరించిన పంచ సూత్రాలు గుర్తుంచుకొని, ప్రవర్తించినప్పుడు ప్రపంచంలో మనిషి ప్రశాంత జీవనం సాగించవచ్చును.

గురువాణి
ప్రశ్నలు - సమాధానములు

సంపుటి -1 సంచిక - 10



# హారతి ఎలా ఇవ్వాలి?

**అంతటా వ్యాపించిన భగవంతుడిని మనం ఈ చర్మ చక్షువులతో చూడలేము. మనకు ఈ ప్రాపంచిక జ్ఞానం కూడా, నేను పెరిగిన వాతావరణాన్ని బట్టి, నియమితంగానే ఉండిపోయింది. నాకు తెలియకుండానే వీటన్నింటికీ కొంత మేరకు పరిధి ఏర్పడిపోయింది. అది పూర్ణ జ్ఞానం అని చెప్పటానికి వీలులేదు. అందువల్ల, నేను భగవంతుడిని దర్శించడం, అంటే, భగవంతుడిని అనుభవంలోకి తెచ్చుకోగలగటానికి, ఒక జ్ఞాన జ్యోతి అవసరం. కనుక, నా ఎదుట ఉన్న మూర్తి రూపంలో ఉన్న భగవంతుడి చుట్టూ ప్రదక్షిణ దిశలో జ్యోతి చూపిస్తున్నప్పుడు, అక్కడ నాకు విగ్రహం గోచరించకూడదు.**

ప్రపంచంలో అంతటా వ్యాపించి ఉన్న ఆ భగవత్ శక్తిని ఈ హారతి అనే వెలుగులో నేను దర్శించే ప్రయత్నం చేయాలి. ఆ శక్తి ఏమిటి? ఎలా ఉంటుంది? మాటలకు, రూపానికి, భావానికి అతీతమైన ఆ శక్తిని నేను ఎలా అర్థం చేసుకోవాలి?

ఈ హారతి అమ్మవారికి చూపించేటప్పుడు అమ్మవారి విగ్రహం మీద నా ధ్యాస ఉంటే ఒక రకమైన భావన వస్తుంది. అంతటితో ఆగకుండా, నా దృష్టి ఆ వెలుగు మీద ఉంచగలగాలి. అప్పుడు ఆ వెలుగు కిరణాలు నా ఆజ్ఞా చక్రాన్ని తాకి, భగవంతుని శక్తి నాలో ప్రవేశిస్తున్నట్లు నేను ఊహించుకోవాలి. మిగిలినదంతా ఆ భగవంతుడే చూసుకుంటాడు. ఇలా ప్రతి రోజూ చేయాలి. అలా చేసేటప్పుడు అమ్మవారి చుట్టూ ఉండే శక్తి వలయాన్ని (aura) దర్శిస్తూ, ఇక్కడ హారతి లో నుండి ఒక వెలుగు కనిపిస్తుంది. కాంతికి రూపం ఏమీ ఉండదు కదా. కేవలం శక్తి ఉంటుంది. ఆ శక్తిని నేను దర్శించే ప్రయత్నం చేయాలి.

ఆనంద కర్పూర నీరాజనం కల్పయామి నమః అని చెబుతున్నాము. కర్పూరం లో ఉన్న గొప్పతనం ఏమిటంటే, తాను వెలుగుతూ, కరిగిపోతూ ఇతరులకు ప్రకాశాన్ని అందిస్తూ ఉంటుంది. అంటే, ఒక సేవలో నిమగ్నమై, ఆనందంగా తనను తాను అర్పించుకుంటున్నది. కనుక ఆ కర్పూరం వెలిగిస్తున్నప్పుడు మనలో రావలసిన భావన – ఈ కర్పూరం తనను కాల్చివేస్తున్నా కూడా, ఆనందంగా తనను తాను అర్పించుకుంటున్నది కదా. అందుకే ఆనంద కర్పూర



నీరాజనం అని అన్నారేమో. నేను కూడా, నా జీవితాన్ని భగవంతుడి సేవలో కరిగింపజేయగలగాలి. భగవంతుడి సేవ అంటే, భగవంతుడు సృష్టించిన ఈ సమాజ సేవ చేయడంలో నా జీవితం కరిగిపోవాలి.

హారతి ఇచ్చేటప్పుడు, అమ్మవారి చుట్టూ మూడుసార్లు హారతి తిప్పాలి. అలా తిప్పేటప్పుడు, ప్రతిసారీ కూడా, ఒక చుట్టు పూర్తి అవగానే, క్రింద నుండి పైకి, అనగా చుట్టు మధ్య బాగానికి తీసుకురావాలి(స్టేట్ బ్యాంక్ గుర్తు లాగా). ఇలా చేయడం, అమ్మవారి చక్ర స్థానాన్ని మనకు గుర్తు చేస్తుంది. అమ్మవారి చక్రాలు అనగా అనంతమైన శక్తి కేంద్రాలు. ఆ శక్తి కేంద్రాల నుండి వచ్చిన కాంతిని కూడా నేను భావించటానికి వీలుగా, హారతిని మధ్యలో పైకి చూపించాలి. ఇలా చేయడం ద్వారా అమ్మవారి శక్తి ఈ హారతిలోకి వస్తుంది.

హారతి ఇవ్వకముందు కేవలం కర్పూరమే. హారతి పూర్తి అయ్యేటప్పటికి, అమ్మవారి శక్తి ఆ హారతిలోకి వస్తుంది. ఆ శక్తిని పూర్తి స్థాయిలో తట్టుకునే శక్తి గానీ, యోగ్యత గానీ, మనకు ఉండకపోవచ్చును. అందువల్ల, ఆ శక్తిని కొంచెం తగ్గించడానికి ఒక ఉద్ధరిణతో నీరు హారతికి చూపించి, పళ్లెములో విడువవలెను. గానీ, మనకు ఉండకపోవచ్చును. అందువల్ల, ఆ శక్తిని కొంచెం తగ్గించడానికి ఒక ఉద్ధరిణతో నీరు హారతికి చూపించి, పళ్లెములో విడువవలెను. ఆ తరువాత హారతిని కళ్లకు అద్దుకోవాలి. కళ్లజోడు ఉంటే కళ్లజోడు తీసి రెండు చేతులతో హారతిని కళ్లకు అద్దుకోవాలి. ఆ విధంగా అమ్మవారి శక్తిని గ్రహించడానికే ఆనంద కర్పూర నీరాజనం కల్పయామి నమః అని చెబుతాము. కళ్లజోడు తీయకుండా, లేదా, దూరం నుండి చేతులు ఊపుతూ హారతి అద్దుకున్నాము అనుకుంటే, ఉపయోగం లేదు. రెండు చేతులతో కళ్లకు అద్దుకుంటూ, రక్షాం ధారయామి అని చెప్పాలి. అలా అద్దుకునే హారతి వేడి వల్ల, సదా నాకు రక్షణ కల్పించమని అమ్మవారిని వేడుకుంటున్నాము. రక్షణ అంటే, మాయలో పడిపోకుండా, జ్ఞాన మూర్తిగా నా జీవితం గడిచిపోవాలి అని కోరుకుంటున్నాము అన్నమాట. ఇటువంటి భావనతో మనం హారతిని స్వీకరించాలి.

# శ్రీవిద్యలో నా ప్రయాణం

శ్రీ లలిత్ నారాయణ్ బొంత



**శ్రీ మాత్రే నమః. శ్రీ గురుభ్యో నమః.**

గురువు గారికి సాష్టాంగ నమస్కారం చేస్తూ, ఆయన నాకు ప్రసాదించిన కొత్త జీవితం గురించి తెలియజేస్తున్నాను. నేను దైవారాధన మరియు దైవానుగ్రహము ఉన్న కుటుంబం నుండి వచ్చాను, మా తాతగారు చిన్నతనం నుండి నాలో ఆధ్యాత్మిక జీవన బీజాలను నింపారు. కాలం గడిచేకొద్దీ, నేను నా చదువుపై దృష్టి సారించి, వృత్తిని కొనసాగించాను, వివాహం చేసుకున్నాను, సత్సంతానము పొందాను. ఆధ్యాత్మిక విషయానికి వస్తే, నేను సంవత్సరానికి రెండు సార్లు నవరాత్రులను ఆచరించేవాడిని మరియు దుర్గా దేవి పూజలు చేసేవాడిని. అయితే, 2020లో కోవిడ్-19 మహమ్మారి సమయంలో నేను యూ ట్యూబ్‌లో ఖడ్గమాల స్తోత్రాన్ని చూసినప్పుడు, ఆ స్తోత్రము శ్రీవిద్యను ఉపాసన చేసే సాధకులచే పఠించబడిందని తెలుసుకున్నాను. అంతిమ సత్యాన్ని తెలుసుకోవాలనే నా కోరిక ఉద్భవించింది. శ్రీవిద్య ప్రస్తావన నాలో మరింతగా అన్వేషించాలనే ఉత్సుకతను రేకెత్తించింది.

యూ ట్యూబ్‌లో వెతుకుతున్నప్పుడు, నాకు శ్రీ గురు కరుణామయ గారి బోధనలు కనిపించాయి. నేను ఆయన బోధనలకు ఆకర్షితుడయ్యాను. నేను బెంగళూరులోని పీఠాన్ని సంప్రదించాను, అదృష్టవశాత్తూ, మొదటి మాడ్యూల్ కేవలం నాలుగు రోజుల్లో షెడ్యూల్ చేయబడింది. నేను దానికి హాజరయ్యాను, గురూజీతో మొదటి నేత్ర పరిచయం నుండి నాలో ఏదో మార్పు వచ్చింది. ఇప్పుడు, ఆయన ఆశీర్వాదం మరియు కరుణ కారణంగా జీవితం కొత్తగా కనిపిస్తుంది. పరిస్థితులతో సంబంధం లేకుండా ఎప్పుడూ నవ్వుతూ ఉండేలా ఎప్పుడూ చిరునవ్వుతో ఉండే ఆయన ముఖారవిందమును నాకు నిరంతరం గుర్తుచేస్తుంది. అమ్మవారికి కట్టుబడి ఉండడం మరియు ఆమె నిర్ణయాలను అంగీకరించడం నాకు కొత్త జీవన విధానంగా మారింది.

గృహస్థ ఆశ్రమం(గృహస్థు దశ)లో నా బాధ్యతలను నిర్వర్తిస్తూ ఆధ్యాత్మిక జీవితాన్ని గడపడం ఆయన నుండి నేను నేర్చుకున్న అత్యంత ముఖ్యమైన పాఠం. గురువు గారు ఎల్లప్పుడూ అమ్మవారు ప్రసాదించిన భోగాలు, ఆకర్షణలు మనకు చెందవని గ్రహించి వాటిని ఆస్వాదించాలని సలహా ఇస్తూంటారు. శ్రీశైలం, విజయవాడ, బెంగళూరు, హైదరాబాద్ మరియు కాశీలో ఆయన సాన్నిధ్యము పొందడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన సౌరభం(ఆధ్యాత్మిక కాంతి) నాకు అద్భుతమైన శక్తిని ఇస్తుంది. అయితే, నేను ఆయన కళ్లలోకి సూటిగా ఎప్పుడూ స్పష్టంగా చూడలేకపోయాను. ఆయన ముఖారవిందము విభిన్న లక్షణాల సమ్మేళనంగా ఒక ప్రకాశవంతమైన కాంతితో కనిపిస్తుంది.

నేను ఉదయం గురు మంత్రాన్ని జపించినప్పుడు, నేను ఆయన ఆశీర్వాదాలను స్పష్టంగా చూస్తాను. ఎప్పుడైతే తనతో సహా అందరూ ఈ లోకాన్ని విడిచివెళ్లిపోతారనే మాటను ఆయన ప్రస్తావిస్తారో, నా వెన్నెముకలో వణుకు పుడుతుంది.

మా ఆత్మలు వర్ణించలేని అనుబంధాన్ని పెంచుకున్నందున, ఆయన లేకుండా ఎలా జీవించాలో నేను ఇంకా నేర్చుకోలేదు. ఆయన ఒకసారి నాతో అన్నారు, "నువ్వు మరియు నేను ఇద్దరు వేర్వేరు వ్యక్తులు అని ఎందుకు అనుకుంటున్నావు? ఎల్లప్పుడూ నీలో నన్ను అనుభూతి చెందు". అవును గురువుగారు, నేను దానిని ఆచరించడానికి ప్రయత్నిస్తున్నాను. పనిలో మరియు ఇంట్లో నా చుట్టూ ఉన్న వ్యక్తులు నా స్వభావంలో గణనీయమైన మార్పును గమనించారు. వారు నన్ను చాలా ప్రశాంతంగా ఎటువంటి పరిస్థితినైనా అంగీకరించే స్థితిని గమనించారు. నాలో నేను అదే పరివర్తనను అనుభవిస్తున్నాను.

శ్రీవిద్య కేవలం అభ్యాసం కాదు, జీవన విధానం అని గురువు గారు చెప్పడం సరైనదే. ఇది మనల్ని మనం మార్చుకోడానికి ఒక పద్ధతి. అరుణాంబ అమ్మగారి నుండి నాకు లభించిన ఆదరణ మరియు ఆప్యాయత గురించి ప్రస్తావించకపోతే ఎదో వెలితిగా ఉంది. గురువుగారు మాకు దీక్ష ఇచ్చే సమయంలో అతి చిన్న వివరాలను కూడా ఆమె చూసుకోవడంలో, నేను ఎల్లప్పుడూ ఆ తల్లి ఉనికిని గ్రహిస్తాను. నేను ఇప్పుడు 5వ మరియు 6వ మాడ్యూల్‌లను పూర్తి చేసాను మరియు గురువు గారి నుండి తర్వాతి మాడ్యూల్స్ మరియు మార్గదర్శకత్వం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను.

**శ్రీ మాత్రే నమః**



# సానుకూల దృక్పథం



శివుడు శంఖం ఊదితే, వాన పడుతుందని ఒక నమ్మకం.

ప్రతి సారీ, శివుడు శంఖం ఊదుతున్నాడు. వానలు పడుతున్నాయి. పంటలు చక్కగా పండుతున్నాయి. జీవరాశులన్నీ సంతోషంగా జీవిస్తున్నాయి.

ఒక రోజు, శివుడు ఇలా ఆలోచించాడు.

"నేను ప్రతి సారీ శంఖం ఊదుతున్నాను. వానలు పడుతున్నాయి. ఒకవేళ నేను శంఖం ఊదకపోతే వానలు పడవు కదా! అప్పుడు ఈ మానవుడు ఏమి చేస్తాడు? చూద్దాం!"

ఇలా ఆలోచించిన శివుడు శంఖం ఊదడం ఆపేశాడు.

వానలు ఆగిపోయాయి. పంటలు పండడం లేదు.

కనీసం త్రాగడానికి కూడా నీళ్లు లేక, అనేక జీవరాశులు మరణిస్తున్నాయి.

ఇలా కొన్ని రోజులు గడిచాయి.

"నేను శంఖం ఊదడం ఆపేశాను కదా! వానలు కూడా పడటం లేదు. ఈ మానవుడు ఏమి చేస్తున్నాడో చూద్దాం!" అని శివుడు అనుకున్నాడు.



క్షణమే శివుడు భూమి మీదకు వచ్చేశాడు.

ఒక వృద్ధ బ్రాహ్మణ రూపంలోకి మారిపోయాడు.

అక్కడ నుండి భూమి మీద తిరుగుతూ పరిసరాలను గమనిస్తున్నాడు.

ఎటువైపు చూసినా, చనిపోయిన జంతువుల కళేబరాలు, మానవ శరీరాలు, ఎముకలు మొదలైన వాటితో దృశ్యం చాలా భయానకంగా ఉన్నది.

అలా వెళుతూ ఉండగా, ఒక చోట, ఒక రైతు పొలం దున్నుతూ కనిపించాడు.

శివుడు ఆశ్చర్యపోయాడు.

"ఎక్కడా వానలు లేవు కదా! అకాలం ఏర్పడింది కదా! ఇప్పుడు ఈ రైతు పొలం దున్నితే నీరు ఎక్కడ నుండి లభిస్తుంది? పంట ఎలా పండిస్తాడు? నాకు తెలియకుండా ఎవరైనా దేవతలు ఇతనికి సహాయం ఏమైనా చేస్తున్నారా?" అని శివుడు అనుకున్నాడు.

అక్కడ నుండి, వృద్ధ బ్రాహ్మణ రూపంలో ఉన్న శివుడు ఆ రైతు దగ్గరకు వెళ్లాడు. అప్పుడు వారిద్దరి మధ్యా ఇలా సంభాషణ సాగింది.

బ్రాహ్మణుడు: ఏమయ్యా కర్షకుడా! ఏమి చేస్తున్నావు?

రైతు: కనబడటం లేదా? పొలం దున్నుతున్నాను.

బ్రాహ్మణుడు: పొలం దున్నుతున్నావు నిజమే కానీ, వానలు పడటం లేదు కదా!

అకాలం వచ్చింది కదా! నీకు తెలియదా?



రైతు: ఓరి వెర్రివాడా! వాన ఈ రోజు పడకపోతే రేపు పడవచ్చు కదా!

బ్రాహ్మణుడు: ఔను పడవచ్చు కదా!

రైతు: నేను పొలం దున్నకపోతే, వాన పడే సమయానికి ఆ వాన నీటిని పీల్చుకోవడానికి నా పొలం లోని నేల సిద్ధంగా ఉండదు కదా!

బ్రాహ్మణుడు: అవును.

రైతు: అప్పుడు, రేపు వాన పడితే, ఆ వాన నా పొలానికి ఉపయోగపడదు కదా! అందుకే, రేపు వాన పడుతుందన్న ఆశతో, రేపు పడే వాన కోసం నా పొలాన్ని సిద్ధంగా ఉంచుకోవడానికి దున్నుతున్నాను.

బ్రాహ్మణుడు: చాలా చక్కని విషయం చెప్పావయ్యా!

రైతు: అంతే కాదు. ఇంకా విను.

బ్రాహ్మణుడు: ఏమిటది?

రైతు: వానలు పడటం లేదు కదా - అని నేను పొలం దున్నడం మానేస్తే, నా చేతులకు పొలం దున్నే అలవాటు తప్పిపోతుంది. అప్పుడు రేపు వాన పడితే నేను పొలం దున్నాలంటే నా శరీరం సహకరించదు కదా! అందుకని, నా అలవాటు పోకుండా ఉండడం కోసం కూడా నేను పొలం దున్నుతున్నాను.

బ్రాహ్మణుడు: చక్కని విషయం చెప్పావు. నీ కష్టం ఊరికే పోదులే! అంటూ ఆ బ్రాహ్మణ రూపంలో ఉన్న శివుడు అక్కడి నుండి ముందుకు కదిలాడు.

ముందుకు వెళుతూ వెళుతూ శివుడు ఇలా అనుకున్నాడు.

"ఆ రైతు, రేపు వాన పడుతుందనే ఆశతో పొలం దున్నుతున్నాడు. అంతే కాదు. తన అలవాటు పోకుండా ఉండడానికి పొలం దున్నుతున్నాడు."

ఇలా అనుకుంటున్న శివుడికి అకస్మాత్తుగా ఒక ఆలోచన స్ఫురణకు వచ్చింది.

"ఆ రైతు తన అలవాటు పోకుండా ఉండడం కోసం పొలం దున్నుతున్నాడు.

మరి నేను కూడా శంఖం ఊది చాలా రోజులు అయింది కదా! నాకు కూడా అలవాటు తప్పిపోయిందేమో! నన్ను నేను పరీక్షించుకుంటాను."



అని ఆలోచించిన శివుడు జోలె నుండి శంఖం బయటకు తీసి గట్టిగా ఊదాడు.

శంఖం నుండి శంఖనాదం చాలా గట్టిగా వచ్చింది.

తన అలవాటు తప్పిపోలేదు అన్న నమ్మకం కలిగి శివుడు సంతోషించాడు.

శివుడు శంఖం ఊదేసరికి, జోరున వాన పడింది.

పొలం దున్నుతున్న ఆ రైతు ముఖంలో సంతోషం వెల్లివిరిసింది.

కనుక, మనం నేర్చుకోవాలనుకునేది, నిరంతరం అభ్యాసం చేస్తూ ఉంటే ఆ విషయం లో ప్రవీణులం అవుతాము. చక్కని ఫలితం కూడా ఉంటుంది.

**అనగననగ రాగమతిశయిల్లుచునుండు,**
**తినగ తినగ వేప తియ్యగుండు,**
**సాధనమున పనులు సమకూరు ధరలోన,**
**విశ్వదాభిరామ వినుర వేమ**

అని వేమన శతకం లో చెప్పినట్లు, ఏ పని అయినా లక్ష్యంగా పెట్టుకుని పని చేసేటప్పుడు, అనేక అవరోధాలు ఎదురైనా, వాటిని దాటుకుంటూ, ముందుకు వెళ్లేవారికి లక్ష్యము తప్పనిసరిగా సిద్ధిస్తుంది.

# గురువాణి
బాలల విభాగము

సంపుటి -1 సంచిక -3



## శ్రద్ధావాన్ లభతే జ్ఞానం తత్పరః సంయతేంద్రియః ।
## జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిం అచిరేణాధి గచ్ఛతి ॥

~ భగవద్గీత 4 - 39

శ్రద్ధావాన్ – లభతే – జ్ఞానం – తత్పరః – సంయతేంద్రియః – జ్ఞానం – లబ్ధ్వా – పరాం – శాంతిం – అచిరేణ – అధిగచ్ఛతి

**ప్రతిపదార్థం**

సంయతేంద్రియః = జితేంద్రియుడు ; తత్పరః = సాధనా పరాయణుడు ; శ్రద్ధావాన్ = శ్రద్ధ గలవాడు ; జ్ఞానం = ఈ తత్త్వజ్ఞానాన్ని ; లభతే = పొందుతాడు ; జ్ఞానం, లబ్ధ్వా = (ఈ) జ్ఞానాన్ని పొంది ; అచిరేణ = తత్ క్షణమే ; పరం, శాంతిం = పరమ శాంతిని ; అధిగచ్ఛతి = పొందుతాడు.

**తాత్పర్యం**

“ఇంద్రియాలను జయించి శ్రద్ధా సహనాలతో ఏకాగ్ర సాధన చేసేవాడు జ్ఞానాన్నీ, దానిని పొందిన శీఘ్రకాలంలోనే పరమశాంతినీ పొందుతాడు. ”


**వివరణ**

శ్రద్ధ, సాధనా పరాయణత్వం, ఇంద్రియ నిగ్రహం - ఇవన్నీఒకదానిపై ఒకటి పరస్పరం ఆధారపడి ఉన్నవి. మనస్సు, ఇంద్రియాలు వశం అయ్యేటందుకూ, ఆత్మజ్ఞానాన్ని పొందడానికీ, సంపూర్ణంగా ఆత్మతత్వం గ్రహించడానికీ, శ్రద్ధతో, తదేక దీక్షతో, ధ్యానసాధన అన్నది చేస్తూనే ఉండాలి. అప్పుడే, బ్రహ్మజ్ఞానం కలుగుతుంది. తద్వారా పరమశాంతి లభిస్తుంది. శ్రద్ధ లోపిస్తే, సాధన తగ్గుతుంది. సాధన కుంటుబడి, విషయాసక్తి పెరిగితే పతనం తప్పదు.

## మంచి అలవాట్లు (3)

పడుకోబోయే ముందు భగవంతుని తలచుకుంటూ నిద్ర పోతే మంచి జరుగుతుంది.

# శ్రీవిద్య తరగతుల వివరాలు




## జూలై నెల తరగతులు

### మాడ్యూల్ 1 & 2

ఇంగ్లీష్: 14th, 15th & 16th జూలై, 5 pm - 9 pm.
తెలుగు: 21st, 22nd & 23rd జూలై, 5 pm - 9 pm.

### మాడ్యూల్ 5 & 6

తెలుగు: 14th & 15th జూలై, 7 am - 10 am.

# జూలై నెలలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం కార్యక్రమాలు



## జూలై 2 & 3 - పంచదశి మంత్ర దీక్ష & గురు పూర్ణిమ

జూలై 2, జూలై 3 తేదీల్లో హైదరాబాద్‌లోని కర్మన్‌ఘాట్‌లో గురుపూర్ణిమ వేడుకలు నిర్వహించనున్నారు.

జూలై 2న, కొంతమంది సాధకులు పంచదశిని స్వీకరిస్తారు, గురూజీచే నిర్వహించబడే పంచదశి హోమం మరియు సామూహిక పంచదశి జపం ఉంటుంది.

జూలై 3న గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించనున్నారు. గురు సాన్నిధ్యం లో మంత్ర జపం చేయగలగడం గొప్ప భాగ్యం. కాబట్టి రెండు రోజులూ కార్యక్రమాల్లో పాల్గొని తరించగోర్తాము.

గురుపాదుకలు కావాలనుకునే వారు పంచదశి దీక్షా కార్యక్రమంలో FRONT డెస్క్ నుండి వాటిని తీసుకోవచ్చు.



## జూలై 3 - గురు పూర్ణిమ

గురువులను, ఉపాధ్యాయులను, పెద్దలను పూజించే రోజును గురు పౌర్ణమి లేదా వ్యాస పౌర్ణమి అని పిలుస్తారు. ప్రతి సంవత్సరం ఆషాఢ శుద్ధ పౌర్ణమి రోజున గురుపౌర్ణమి జరుపుకుంటారు. ఈ రోజున గురుపూజోత్సవం జరిపి గురువులకు కానుకలు బహుమతులు సమర్పించి వారిని సత్కరించి వారి ఆశీర్వాదములు తీసుకొంటారు. తమ జీవితానికి మార్గనిర్దేశం చేసి, ముక్తి వైపు నడిపించివందుకు ప్రతిఫలంగా ఇలా చేస్తారు.గురువుల పట్ల ఇదే గౌరవం అన్నివేళలా పాటిస్తున్నప్పటికీ ఈ రోజు వ్యాసమహాముని పుట్టిన రోజు కాబట్టి ఈ రోజుకంత ప్రాధాన్యత ఉంది.

ఈ రోజున చాలామంది సూర్యోదయం వేళ ఉపవాసం ఆరంభించి, చంద్రోదయం వేళకు ఉపవాసం ముగిస్తారు. చంద్రోదయాన్ని చూసిన తర్వాత లేదా సాయంత్రం పూజలు ముగిసిన తర్వాత ఉపవాసకులు ఆహారం స్వీకరిస్తారు.



## జూలై 13 - కామిక ఏకాదశి

ఆషాఢ మాసములో కృష్ణ పక్ష ఏకాదశిని కామిక ఏకాదశిగా జరుపుకుంటారు. ఈ ఏకాదశికి పేరుకు తగినట్లే మనసులోని కోరికలను సిద్ధింపచేసే శక్తి ఉందని భావిస్తారు. శ్రీ మహావిష్ణువు యోగనిద్రలోకి వెళ్లిన నాలుగు నెలల కాలంలో వచ్చే తొలి ఏకాదశి కావటంతో దీనిని విశేషంగా పరిగణిస్తారు. శ్రీహరిని ఆరాధించటం, తులసీ దళాలతో పూజ చేయటం, వెన్నను దానం చేయటం ఈ ఏకాదశి ప్రత్యేకతలుగా చెప్పబడ్డాయి.

# జూలై నెలలో శ్రీవిద్యా జ్ఞాన పీఠం కార్యక్రమాలు

## జూలై 17 - దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం



జనవరి 15 నుంచి జూలై 16 వరకు ఉత్తరాయణం, జూలై 17 నుంచి జనవరి 14 వరకు దక్షిణాయనం అంటారు.దక్షిణాయనంలో పిండ ప్రదానాలు , పితృ తర్పణాలు చేయాలని, సాత్వికాహారం తీసుకోవాలంటారు.


సూర్య గమనం ఆధారంగా కాలాన్నిరెండు భాగాలుగా విభజించారు. భూమధ్యరేఖకు ఉత్తరదిశలో సూర్యుడు కనిపిస్తే ఉత్తరాయణమని , దక్షిణంగా సంచరించినప్పుడు దక్షిణాయమని అన్నారు. అంటే ఏడాదిలో 6 నెలలు ఉత్తరాయణం, 6 నెలలు దక్షిణాయనం. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించినప్పుడు ఉత్తరాయణం...కర్కాటక రాశిలోకి ప్రవేశించినప్పుడు దక్షిణాయనం ప్రారంభమవుతుంది. సూర్యుడు తూర్పున ఉదయిస్తాడని చెప్పుకున్నా.. సరిగ్గా గమనిస్తే అది తూర్పు దిక్కున జరగదు.. కేవలం ఏడాదిలో రెండురోజులు మాత్రమే సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు... అవి మార్చి 21 , సెప్టెంబరు 23. మిగిలిన ఆరు నెలలు ఈశాన్యానికి దగ్గరగా , మరో 6 నెలల ఆగ్నేయానికి దగ్గరగా సూర్యోదయం జరుగుతుంది.

సూర్యుడు ఈశాన్యానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'ఉత్తరాయాణం' అని , ఆగ్నేయానికి దగ్గరగా ఉదయించే కాలాన్ని 'దక్షిణాయనం' అని అంటారు. ఈ దక్షిణాయనంలో సూర్యుడు భూమధ్య రేఖకు దక్షిణ దిశలో పయనిస్తాడు. ఆధ్యాత్మిక పరంగా ఉత్తరాయణం దేవతలకు పగలు అయితే , దక్షిణాయనం దేవతలకు రాత్రి కాలం. ఈ కాలంలో శ్రీమహావిష్ణువు యోగనిద్రలో ఉంటాడు.అందుకే ఇలాంటి సమయంలో మనిషి ఎదుగుదలకు దైవశక్తి సాయం ఎంతో అవసరం, అందుకే దేవతల శక్తిని ప్రేరేపించడానికి ప్రత్యేక ఉపవాసాలు, పూజలు చేస్తారు. అందుకే ఇది ఉపాసన కాలం అయింది. ఈ సమయంలోనే యోగులు, మఠాధిపతులు చాతుర్మాస దీక్షచేపడతారు. ఆషాడ శుద్ద ఏకాదశి రోజున యోగ నిద్రలోకి వెళ్లి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు నిద్రలేస్తాడు.

శాస్త్రీయంగా దక్షిణాయనంలో సూర్యకాంతి భూమి మీద తక్కువగా ప్రసరిస్తుంది, ఫలితంగా జీవులలో రోగనిరోధకశక్తి క్షీణించి రోగాల బారిన పడతారు. వీటిని నిరోధించడానికి ఈ కాలంలో బ్రహ్మచర్యం , ఉపాసన , తరుచుగా ఉపవాసాలు , పూజలు , వ్రతాల పేరుతో పాటించే నియమాలు రోగనిరోధక శక్తిని పెంచి , ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. ఎలా చూసిన దక్షిణాయనంలో చేసే జప , దాన , పూజలు ఆరోగ్యాన్ని , అధ్యాత్మిక అనుభూతుని ప్రసాదించడంతో పాటు పరమాత్మ పాదాలను చేరుస్తాయి...

ముఖ్యంగా దక్షిణాయనంలోనె పితృ దేవతలు తమ సంతానం ఇచ్చే శ్రాద్ధాలు , విశేష తర్పణాలను స్వీకరించేందుకు భూమిపైకి వస్తారని అంటారు. ఈ సమయంలోనే పితృదేవతారాధనకు సంబంధించిన మహాలయ పక్షాలు వస్తాయి. పితృదేవతలను సంతృప్తిపరిస్తే వారి అను గ్రహంతో సంతానాభివృద్ధి జరుగుతుంది. శ్రద్ధాదులు నిర్వహించకపోవడం కూడా సంతాన లేమికి ఒక కారణమని పెద్దలు పేర్కొంటారు. బతికుండగా తల్లిదండ్రుల సేవ , మరణించాక శ్రాద్ధాలు చేయడం విధి , ఎంతో ముఖ్యం , శుభప్రదం. పితృ రుణం తీర్చుకోవడానికి అది మార్గం మాత్రమే కాదు...కని పెంచిన తల్లిదండ్రులకు అది ఒక కృతజ్ఞతా పూర్వక చర్య.'


# శ్రీవిద్యా జ్ఞాన పీఠంలో జరిగిన కార్యక్రమలు


పీఠం భూమి పత్రంపై సంతకం చేస్తున్న గురూజీ


పీఠం భూమిలో హోమం


శ్రీవిద్యా జ్ఞాన పీఠం భూమిలో హోమం


UK లో అమ్మవారికి పూజ చేస్తున్న గురూజీ


పీఠంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

గ్రీష్మ ఋతువు **ఆషాఢ మాసము**

## JUNE-JULY

| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN**<br>**భాను (ఆది)**<br>రాహు సా.4.30 ల 6.00<br>సా.దు. 4.25 ల 5.13 |  | **25** ౩<br>సప్తమి రా.8.26<br>పుబ్బ ఉ.7.24<br>అమృ రా.1.41 ల 3.25<br>ప.వ.3.14 ల 4.58 | **2** ౧౦<br>చతుర్దశీ రా.7.23<br>జ్యేష్ఠ ప.12.38<br>ప.వ. 10.6 ల 11.38<br>రా.వ.8.18 ల 9.50 | **9** ౧౭<br>సప్తమి రా.1.12<br>ఉత్తరాభాద్ర రా.1.4<br>అమృ రా.8.32 ల 10.2<br>ప.వ. 11.29 ల 12.59 | **16** ౨౪<br>చతుర్దశీ రా.9.16<br>ఆర్ద్ర రా.2.36<br>అమృ ప.3.53 ల 5.36<br>ఉ.వ. 9.54 ల 11.36 |
| **MON**<br>**ఇందు (సోమ)**<br>రాహు ఉ.7.30 ల 9.00<br>ప.దు. 12.24 ల 1.12<br>ప.దు. 2.46 ల 3.34 | **19** ౨౮<br>ఆషాఢశుక్ల పాడ్యమి ప.9.49<br>ఆర్ద్ర రా. 7.10<br>అమృ ఉ.8.25 ల 10.8<br>వర్జ్యము లేదు | **26** ౪<br>అష్టమి రా.9.46<br>ఉత్తర ప.9.31<br>అమృ తె.4.47ల<br>రా.వ. 6.30 ల 8.13 | ○ **3** ౧౧<br>m పూర్ణిమ సా.5.32<br>మూల ప.11.40<br>అమృ ఉ.5.30 ల 7.2<br>రా.వ. 8.45 ల 10.16 | **10** ౧౮<br>అష్టమి రా.11.23<br>రేవతి రా 12.3<br>అమృ రా.9.43 ల 11.15<br>ప.వ. 12.32 ల 2.4 | ● **17** ౨౫<br>1 అమావాస్య రా.10.32<br>పునర్వసు తె.4.36<br>అమృ రా.1.59 ల 3.43<br>ప.వ. 3.35 ల 5.19 |
| **TUE**<br>**భౌమ(మంగళ)**<br>రాహు ప.3.00 ల 4.30<br>ఉ.దు. 8.24 ల 9.12<br>రా.దు. 10.46 ల 11.36 | **20** ౨౯<br>విదియ ప.11.10<br>పునర్వసు రా.9.17<br>అమృ సా.6.40 ల 8.24<br>ఉ.వ.8.13 ల 9.57 | **27** ౫<br>నవమి రా.10.34<br>హస్త ప.11.14<br>అమృ ఉ.6.30 వరకు<br>రా.వ. 7.38 ల 9.19 | **4** ౧౨<br>ఐ.పాడ్యమి సా.3.23<br>పూర్వాషాఢ ప.10.24<br>అమృ ఉ.5.51 ల 7.22<br>పునరమృ రా.2.54ల 4.24<br>సా.వ.5.54 ల 7.24 | **11** ౧౯<br>నవమి రా.9.50<br>అశ్విని రా.11.17<br>అమృ సా.4.19 ల 5.52<br>రా.వ. 7.25 ల 8.57 | |
| **WED**<br>**సౌమ్య(బుధ)**<br>రాహు ప.12.00 ల 1.30<br>ప.దు. 11.36 ల 12.24 | **21** ౩౦<br>తదియ ప.12.52<br>పుష్యమి రా.11.43<br>అమృ సా.4.40 ల 6.26<br>ఉ.వ. 6.5 ల 7.51 | **28** ౬<br>దశమి రా.10.56<br>చిత్ర ప.12.29<br>అమృ ఉ.5.44 ల 7.25<br>పునరమృ తె.4.9 ల<br>రా.వ.6.15 ల 7.54 | **5** ౧౩<br>విదియ ప.1.5<br>ఉత్తరాషాఢ ఉ.8.56<br>అమృ రా.9.36 ల 11.6<br>ప.వ. 12.39ల 2.9 | **12** ౨౦<br>దశమి రా.8.46<br>భరణి రా.11.1<br>అమృ రా.6.15 ల 7.50<br>ఉ.వ.8.46 ల 10.20 | |
| **THU**<br>**బృహస్పతి(గురు)**<br>రాహు ప.1.30 ల 3.00<br>ప.దు. 10.00 ల 10.48<br>పు.దు. 2.48 ల 3.36 | **22** ౩౧<br>చవితి ప.2.47<br>ఆశ్రేష రా.2.19<br>అమృ రా.12.32 ల 2.19<br>ప.వ.1.53ల 3.40 | **29** ౭<br>ఏకాదశీ రా.10.43<br>స్వాతి ప.1.13<br>అమృ ఉ.5.48 వరకు<br>పునరమృ తె.4.34 ల<br>రా.వ.6.52 ల 8.29 | **6** ౧౪<br>తదియ ప.10.38<br>శ్రవణం ఉ.7.19<br>అమృ రా.7.57 ల 9.26<br>ప.వ. 11.2 ల 12.31 | **13** ౨౧<br>ఏకాదశీ రా.8.6<br>కృత్తిక రా.11.7<br>అమృ రా.8.42 ల 10.18<br>ప.వ. 11.4 ల 12.40 | |
| **FRI**<br>**భృగు (శుక్ర)**<br>రాహు ప.10.30 ల 12.00<br>ఉ.దు.8.24 ల 9.12<br>పు.దు. 12.24 ల 1.12 | **23** ఆషా ౧<br>పంచమి సా.4.49<br>మఘ సా.4.58<br>అమృ రా.2.17ల 4.4<br>ప.వ. 3.38 ల 5.24 | **30** ౮<br>ద్వాదశీ రా.10.4<br>విశాఖ ప.1.29<br>అమృ ఉ.6.11 వరకు<br>పునరమృ రా.2.57 ల 4.32<br>సా.వ. 5.26 ల 7.1 | **7** ౧౫<br>చవితి ఉ.8.9 ధనిష్ఠ ఉ.5.38<br>శతభిషం రా.3.56<br>అమృ రా.9.15 ల 10.44<br>ప.వ.12.19 ల 1.48 | **14** ౨౨<br>ద్వాదశీ రా.8.2<br>రోహిణి రా.11.51<br>అమృ రా.8.32 ల 10.11<br>ప.వ. 3.36 ల 5.14 | |
| **SAT**<br>**స్థిర (శని)**<br>రాహు ఉ.9.00 ల 10.30<br>ఉ.దు. 6.00 ల 7.36 | **24** ౨<br>షష్ఠి సా.6.45<br>పుబ్బ పూర్తి<br>అమృ రా.12.19ల 2.4<br>ప.వ. 1.45 ల 3.31 | ఆషాఢ శుక్ల **1** ౯<br>త్రయోదశీ రా.8.54<br>అనూరాధ ప.1.16<br>అమృ రా.4.4 ల 5.37<br>సా.వ.6.43 ల 8.16 | **8** ౧౬<br>పంచమి ఉ.5.43<br>షష్ఠి రా.3.21<br>అమృ రా.6.54ల 8.24<br>ప.వ.9.55 ల 11.25 | **15** ౨౩<br>త్రయోదశీ రా.8.21<br>మృగశిర రా.12.55<br>అమృ ప.3.43 ల 5.24<br>ఉ.వ. 5.42 ల 7.22 | |

### పండుగలు

**జూన్**

19 ఆషాఢ మాస స్నానారంభం వారాహీ నవరాత్రారంభం

22 ఆరుద్ర కార్తె రా. 2.4

23 స్కంద పంచమి

24 కుమార షష్ఠీ

28 మహాలక్ష్మీ వ్రతారంభం

29 శయన ఏకాదశి (తొలి ఏకాదశీ), బక్రీద్

30 చాతుర్మాస్య వ్రతారంభం వాసుదేవ ద్వాదశీ

**జూలై**

1 శని త్రయోదశీ

2 శివ పవిత్రార్చనం

3 గురు పూర్ణిమ ఆషాఢ పూర్ణిమ

5 పార్వతీ సుమంగళీ పూజ

6 సంకట హర చతుర్థి పునర్వసుకార్తె రా. 3.49

13 కామికా ఏకాదశీ

15 మాస శివరాత్రి

17 కర్కాటక సంక్రమణం దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం సర్వ అమావాస్య

# గురువాణి

కాల నిర్ణయ పట్టిక





శ్రీ శోభకృత్ నామ సంవత్సరం

# 2023

కలియుగాది 5124, శాలిశకం 1945

వర్ష ఋతువు అధికశ్రావణమాసము

## JULY-AUGUST



| | | | | | |
|---|---|---|---|---|---|
| **SUN** భాను (ఆది) రాహు సా.4.30 ల 6.00 సాదు. 4.25 ల 5.13 | | **23** పంచమి ఉ.7.50 ల ఉత్తర సా 4.59 అమృ వ.9.06 ల 10.51 రా.వ. 2.1 ల 3.44 | **30** ద్వాదశీ ఉ.7.6 త్రయోదశీ తె.5.19 మూల రా.7.48 అమృ ప.1.38 ల 3.10 ఉ.వ.5.57వరకు రా.వ.6.14ల7.47 తెవ 4.54ల | **6** పంచమి ప.1.5 ఉత్తరాభాద్ర ప.9.19 అమృ ఉ.6.16 వరకు రా.వ. 8.45 ల 10.16 | **13** ద్వాదశీ ఉ.8.56 ఆర్ద్ర ప.10.6 అమృతం లేదు రా.వ.11.4 ల 12.47 |
| **MON** ఇందు (సోమ) రాహు ఉ.7.30 ల 9.00 పదు. 12.24 ల 1.12 పదు. 2.46 ల 3.34 | | **24** షష్ఠి ప.9.11 హస్త సా.6.50 అమృ ప.12.20 ల 2.3 రా.వ. 3.17 ల 4.58 | **31** చతుర్థి రా.3.13 పూర్వాషాఢ రా.6.37 అమృ ప.2.1 ల 3.32 ఉ.వ. 6.26 వరకు రా.వ. 2.7ల 3.37 | **7** షష్ఠి ప.11.13 రేవతి ఉ.8.12 అమృ ఉ.5.54ల 7.25 పునరమృ రా.12.26 ల 1.59 రా.వ. 3.32 ల 5.4 | **14** త్రయోదశీ ప.10.13 పునర్వసు ప.12.3 అమృ ప.9.26 ల 11.10 రా.వ. 8.49ల 10.34 |
| **TUE** భౌమ(మంగళ) రాహు ప.3.00 ల 4.30 ఉదు. 8.24 ల 9.12 రాదు. 10.46 ల 11.36 | **18** అధిక శ్రావణశుక్లపాడ్యమి రా.12.15 పుష్యమి పూర్తి అమృ రా.12.0 ల 1.46 ప.వ.1.25 ల 3.11 | **25** సప్తమి ప.10.2 చిత్ర రా.8.12 అమృ ప.1.26 ల 3.7 రా.వ. 1.59 ల 3.38 | అధిక శ్రావణ శుక్ల **1** పూర్ణిమ రా.12.51 ఉత్తరాషాఢ సా.5.9 అమృ ప.11.8 ల 12.38 రా.వ. 8.53 ల 10.22 | **8** సప్తమి ప.9.43 అశ్విని ఉ.7.25 అమృ రా.2.17 ల 3.51 సా.వ. 4.51ల 6.25 | **15** చతుర్దశీ ప.11.55 పుష్యమి ప.2.23 అమృ ఉ.7.20 ల 9.6 తె.వ. 4.31 ల |
| **WED** సౌమ్య(బుధ) రాహు ప.12.00 ల 1.30 పదు. 11.36 ల 12.24 | **19** విదియ రా.2.11 పుష్యమి ఉ. 7.5 అమృతం లేదు రా.వ. 9.15 ల 11.1 | **26** అష్టమి ప.10.24 స్వాతి రా.9.2 అమృ వ.11.55ల 1.34 రా.వ. 2.43 ల 4.20 | ○ **2** ఐ.పాడ్యమి రా.10.25 శ్రవణం ప.3.34 అమృ ఉ.5.50 ల 7.20 పునరమృ తె.4.13 ల 5.42 రా.వ.7.17 ల 8.46 | **9** అష్టమి ఉ.8.36 భరణి ఉ.7.1 అమృ తె.4.37 ల రా.వ. 7.1 ల 8.37 | ● **16** అమావాస్య ప.1.49 ఆశ్రేష సా.4.54 అమృ ప.3.8ల 4.54 ఉ.వ. 6.17 వరకు |
| **THU** బృహస్పతి(గురు) రాహు ప.1.30 ల 3.00 పదు. 10.00 ల 10.48 పుదు. 2.48 ల 3.36 | **20** తదియ తె.4.15 ఆశ్రేష ప.9.41 అమృ ఉ.7.53 ల 9.41 రా.వ.10.59 ల 12.45 | **27** నవమి ప.10.16 విశాఖ రా.9.24 అమృ ప.12.28 ల 2.5 రా.వ.1.22 ల 2.58 | **3** విదియ రా.7.57 ధనిష్ఠ ప.1.55 అమృ తె.5.32 ల రా.వ.8.36 ల 10.5 | **10** నవమి ఉ.7.55 కృత్తిక ఉ.7.3 అమృ ఉ.6.13 వరకు పునరమృ తె.4.18ల 5.56 రా.వ.11.24 ల 1.2 | **పండుగలు** జూలై 20 పుష్యమికార్తె తె.5.22 ఆగస్టు 3 ఆశ్రేషకార్తె తె.5.38 8 శుక్రమౌఢ్యమి ప్రారంభం 12 సర్వ ఏకాదశీ 14 మాస శివరాత్రి 15 స్వాతంత్ర్య దినోత్సవం 16 సర్వ అమావాస్య |
| **FRI** భృగు (శుక్ర) రాహు ప.10.30 ల 12.00 ఉదు.8.24 ల 9.12 పుదు. 12.24 ల 1.12 | **21** చవితి పూర్తి మఘ ప.12.18 అమృ ప.9.38 ల 11.24 రా.వ.9.7 ల 10.53 | **28** దశమి ప.9.39 అనూరాధ రా.9.16 అమృ ప.10.55 ల 12.30 రా.వ.2.44 ల 4.18 | **4** తదియ సా.5.29 శతభిషం ప.12.14 అమృ ఉ.7.1 వరకు పునరమృ రా.3.12 ల 4.41 రా.వ.6.13 ల 7.43 | **11** దశమి ఉ.7.45 రోహిణి ఉ.7.34 అమృ రా.11.24 ల 1.4 ప.వ.1.24 ల 3.4 | |
| **SAT** స్థిర (శని) రాహు ఉ.9.00 ల 10.30 ఉదు. 6.00 ల 7.36 | **22** చవితి ఉ.6.9 పుబ్బ ప.2.46 అమృ ఉ.7.42 ల 9.28 రా.వ.10.37ల 12.22 | **29** ఏకాదశీ ఉ.8.33 జ్యేష్ఠ రా.8.44 అమృ ప.12.7 ల 1.41 తె.వ. 4.25 ల | **5** చవితి ప.3.11 పూర్వాభాద్ర ప.10.41 అమృ తె.4.46 ల రా.వ. 7.43ల 9.14 | **12** ఏకాదశీ ఉ.8.5 మృగశిర ఉ.8.36 అమృ రా.11.28ల 1.11 సా.వ. 5.31ల 7.13 | |

## సూక్తి

మనం తయారు చేసుకున్న సృష్టిలో మనకు మనమే గిరి గీసుకుని ఉండటం అనేది మనలను స్తబ్దులనుగా చేస్తున్నది.
మనకు మనం ఏర్పరచుకున్న హద్దులను చెరిపేసి, మనలను మరలా ఉత్తేజపరచేదే శ్రీవిద్య.

~ శ్రీ గురు కరుణామయ



guruvaani

**Srividya Learning Centre**
#69, 6th Cross Street,
Girinagar Phase I, Bengaluru,
KA 560085, India.

srimeru999@gmail.com
+91 8088256632
www.srimeru.org

Guruvaani is a Digital monthly newsletter published in English & Telugu by Srividya Learning Centre.